


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 18 సంచిక : 381 | 28-03-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00



# కమనీయం.. సీతారామ కళ్యాణం

- మిథిలా మండపంలో కన్నుల పండువగా కళ్యాణోత్సవం
- పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎం దంపతులు
- రామనామంతో మార్మోగిన భద్రాద్రి..
- భారీగా హాజరైన ప్రజలు
- పలవురు మంత్రులు, ప్రముఖుల రాక



శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కన్నులపండువగా కొనసాగింది. వేదపండితుల మంత్రోచ్ఛారణలతో రఘురాముడి కళ్యాణం రమణీయంగా సాగింది. రాములవారిని, సీతమ్మను మిథిలా మండపంలో వేంచేసి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో భద్రాచలం వీధులు రామనామ స్మరణతో మార్మోగాయి. తెలంగాణ ప్రభుత్వం తరఫున స్వామి వారికి సీఎం రేవంత్‌రెడ్డి, గీత దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

వార్త 2లో



## అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం

- బాలరాముడిపై సూర్యకిరణాలతో తిలకం
- తిలకించి, పులకించిన భక్తజనం

వార్త 2లో





శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా అయోధ్యలోని భవ్య రామమందిరంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. శుక్రవారం మధ్యాహ్నం సరిగ్గా 12:00 గంటలకు అభిజిత్ ముహూర్తంలో బాలరాముడి నుదుటిపై సూర్య కిరణాలు తిలకంలా మెరిసిపోయాయి. సైన్స్, ఆధ్యాత్మికత కలబోతగా జరిగిన ఈ 'సూర్య తిలకం' వేడుకను చూసి లక్షలాది మంది భక్తులు పులకించి పోయారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ సూర్య తిలక వేడుకను నిర్వహించారు.



## 30న బీహార్ సిఎంగా నితీశ్ రాజీనామా

వార్త 2లో

## ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

- 25న పార్టీ పేరును, జెండాను, ఎజెండాను ప్రకటిస్తా
- మేడ్చల్ మునీరాబద్ వేదికగా పార్టీని వెల్లడిస్తా
- శ్రీరామనవమి రోజు కాబట్టి ప్రకటన చేస్తున్నా
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటన



వార్త 2లో

## గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో భారీ స్థాయిలో చమురు తెట్టు

2

గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో 600 కి.మీ మేర భారీ స్థాయిలో చమురు తెట్టు ఏర్పడటం ఆందోళన కలిగిస్తోంది. చమురు తెట్టు విస్తరించి సముద్ర జీవ వైవిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు మెక్సికో అధికారులు వెల్లడించారు.



## గొల్లపల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కెటిఆర్

**రాజన్న సిరిసిల్ల, అక్షరకలం ప్రతినిధి**

శ్రీరామనవమి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలోని హనుమాన్ ఆలయంలో సీతారామచంద్ర స్వామి కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. సంప్రయాదబద్ధంగా పండితులు కళ్యాణతోవసం నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాములోరి కల్యాణోత్సవాలకు హాజరైన సందర్భంగా కేటీఆర్‌కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు



# అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం

## బాలరాముడిపై సూర్యకిరణాలతో తిలకం

## తిలకించి, పులకించిన భక్తజనం

**అయోధ్య అక్షరకలం ప్రతినిధి**

శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా అయోధ్యలోని భవ్య రామమందిరంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. శుక్రవారం మధ్యాహ్నం సరిగ్గా 12:00 గంటలకు అభిజిత్ ముహూర్తంలో బాలరాముడి నుదుటిపై సూర్య కిరణాలు తిలకంలా మెరిసిపోయాయి. సైన్స్, ఆధ్యాత్మికత కలబోతగా జరిగిన ఈ 'సూర్య తిలకం' వేడుకను చూసి లక్షలాది మంది భక్తులు పులకించి పోయారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ సూర్య తిలక వేడుకను నిర్వహించారు. మధ్యాహ్నం 12:00 గంటలకు ప్రారంభమై సుమారు కొన్ని నిమిషాల పాటు ఈ కాంతి తిలకం రామ్ లల్లాను ప్రకాశింపజేసింది. ఐఐటీ రూర్కీ శాస్త్రవేత్తల నేతృత్వంలో రూపొందించిన ఆప్‌÷–టో–మెకానికల్ సిస్టమ్ ద్వారా సూర్య కిరణాలు నేరుగా విగ్రహంపై పడేలా ఎ÷–లాన్ చేశారు. ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించేందుకు దేశ విదేశాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంతో పాటు అయోధ్య అంతటా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా భక్తులు ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించారు. సూర్య కిరణం రామ్ లల్లా నుదుటిపై పడగానే భక్తులు 'జై శ్రీరామ్' అంటూ చేసిన నినాదాలతో అయోధ్య నగరం మారుమోగిపోయింది. సూర్యవంశీయుడైన శ్రీరాముడికి సూర్యభగవానుడే స్వయంగా తిలకం దిద్దినట్లుగా ఉన్న ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ అద్భుతం భక్తులకు కనువిందు చేయడమే కాకుండా భారతీయ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ప్రతీకగా నిలిచింది.

# 30న బీహార్ సీఎంగా నితీశ్ రాజీనామా

**పాట్నా, అక్షరకలం ప్రతినిధి**

బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మార్చి 30న సీఎం పదవికి రాజీనామా చేయనున్నారు. అలాగే ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసే అవకాశం ఉంది. ఈనెల 16న రాజ్యసభకు నితీశ్ ఎన్నికయ్యారు. రాజ్యాంగ ప్రకారం ఒక వ్యక్తి ఒకేసారి రెండు సభల్లో పదవులు నిర్వహించరాదు. ఒక పదవిని 14 రోజుల్లోపు వదులుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం బిహార్ శాసనసభ, శాసన మండలికి మార్చి 29 వరకూ విరామం ఇచ్చారు. తిరిగి ఉభయసభలు ఈనెల 30న సమావేశమవుతాయి. అదే రోజు నితీశ్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయనుండటం దాదాపు ఖారారైందని చెబుతున్నారు. మార్చి 16న బిహార్ నుంచి రాజ్యసభకు నితీశ్ ఎన్నికయ్యారు. మొత్తం 37 రాజ్యసభ స్థానాలకు ఖాళీ ఏర్పడగా, బిహార్, ఒడిశా, హర్యానాలోని 11 సీట్లకు మాత్రమే ఎన్నికలు జరిగాయి. తక్కిన స్థానాలకు ఎన్నికలకు ముందే పోటీలేకుండా అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, జేడీయూ అధ్యక్ష పదవికి నితీశ్ కుమార్ ఈనెల 24న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నితీశ్ మినహా ఎవరూ ఈ పదవికి నామినేషన్ వేయలేదు. లోక్‌సభ ఎన్నికలకు ముందు 2023 డిసెంబర్‌లో జేడీయూ అధ్యక్ష పదవికి లలన్ సింగ్ రాజీనామా చేయడంతో అప్పటి నుంచి ఆ పదవిని నితీశ్ నిర్వహిస్తున్నారు. అయితే కేం÷–దరంలో ఆయనకు కీలక మంత్రి పదవి కట్టబెట్టే అవకాశం ఉంది. ఈ కారణంగానే అతను రాజీనామా చేశారని అంటున్నారు.

# గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో భారీ స్థాయిలో చమురు తెట్టు

## సముద్ర జీవులపై తీవ్ర ప్రభావం

**మెక్సికో, అక్షరకలం ప్రతినిధి**

గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో 600 కి.మీ మేర భారీ స్థాయిలో చమురు తెట్టు ఏర్పడటం ఆందోళన కలిగిస్తోంది. చమురు తెట్టు విస్తరించి సముద్ర జీవ వైవిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు మెక్సికో అధికారులు వెల్లడించారు. దీనివల్ల ఏడు ప్రకృతి సంరక్షణ ప్రాంతాలతో సహా సముద్రంలోని జీవరాశులపై పెను ప్రభావం పడిందన్నారు. రెండు సహజ చమురు ఊటలు, ఓ చమురు నౌక సముద్రంలో బోల్తాపడడం వల్ల ఈ ముప్పు సంభవించిందన్నారు. కొన్ని నెలల క్రితం భారీ వర్షాలు, వరదల కారణంగా మెక్సికోలోని వెరాక్రూజ్ ప్రాంతంలో సహజంగా చమురు బయటకు వచ్చే పైప్‌లైన్ దెబ్బతింది. దీంతో లీకైన చమురు నదుల ద్వారా సముద్రంలోకి చేరి, సుమారు 200 కిలోమీటర్ల తీరప్రాంతాన్ని దాటి మొత్తం 600 కిలోమీటర్ల వరకు వ్యాపించింది. అదనంగా, కాంపెచే బేలోని మరో సహజ చమురు ఊట కూడా నిరంతరం లీక్ అవుతూ కాలుష్యాన్ని మరింత పెంచుతోంది. ఇంకా ?. మూడు నెలల క్రితం సముద్రంలో ఒక చమురు నౌక మునిగిపోవడం వల్ల పరిస్థితి మరింత విషమించింది. ఈ ఘటనల వల్ల సముద్రంలోని వందలాది చేపలు, సముద్ర తాబేళ్లు వంటి జలచరాలు ప్రాణాలు కోల్పోతున్నాయి. అలాగే, ప్రకృతి సంరక్షణ ప్రాంతాలు, బయోస్పియర్ రిజర్వులు, జాతీయ పార్కులు కూడా తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ప్రస్తుతం కాలుష్యాన్ని నియంత్రించేందుకు అధికార సిబ్బంది శుభ్రపరిచే చర్యలు చేపడుతున్నారు.

# కమనీయం..సీతారామ కళ్యాణం

## మిథిలా మండపంలో కన్నుల పదువగా కళ్యాణోత్సవం

## పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎం దంపతులు

## రామనామంతో మార్మోగిన భద్రాద్రి..భారీగా హాజరైన ప్రజలు

## పలవురు మంత్రులు, ప్రముఖుల రాక

**భద్రాచలం, అక్షరకలం ప్రతినిధి**







శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవం కన్నులపండువగా కొనసాగింది. వేదపండితుల మంత్రోచ్చారణలతో రఘురాముడి కళ్యాణం రమణీయంగా సాగింది. రాములవారిని, సీతమ్మను మిథిలా మండపంలో వేంచేసి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో భద్రాచలం



వీధులు రామనామ స్మరణతో మార్మోగాయి. తెలంగాణ ప్రభుత్వం తరపున స్వామి వారికి సీఎం రేవంత్‌రెడ్డి, గీత దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కల్యాణోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవంఅంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా స్టేడియంలోని మండపంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీసీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్వామివారి కల్యాణ ఘట్టం మొదలైంది. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యల శిరస్సుపై ఆలయ అర్చకులు జీలకర్ర, బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భద్రాద్రిలో జరుగుతున్న సీతారామయ్య కల్యాణాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీరాముని భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీరామ నామస్మరణతో మిథిలా స్టేడియం ప్రాంగణం మార్మోగింది. సీతారాముల కల్యాణం సందర్భంగా మిథిలా స్టేడియంతో పాటు రామయ్య దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు భారీగా తరలిరావడంతో.. వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. లక్షల మంది భక్తులు ఆలయానికి చేరుకుని పెళ్లి వేడుకను కనులవిందుగా తిలకించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగలేటి సహా పలువురు ప్రముఖులు వేడుకలో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి కుటుంబసమేతంగా సారపాక హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అనంతరం రోడ్డుమార్గాన భద్రాద్రి రాములవారి



ఆలయం వద్దకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామిఅమ్మవార్ల వివాహ మహోత్సవానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఉదయం 11:35 నుంచి మధ్యాహ్నం 12:25 వరకు మిథిలా స్టేడియంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం సారపాక హెలిప్యాడ్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరారు.

# ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

## 25న పార్టీ పేరును,జెండాను, ఎజెండాను ప్రకటిస్తా

## మేడ్చల్ మునీరాబద్ వేదికగా పార్టీని వెల్లడిస్తా

## శ్రీరామనవమి రోజు కాబట్టి ప్రకటన చేస్తున్నా

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటన





**నిజామాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి ఇవాళ ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు. యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ మగవాళ్లు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారని అన్నారు. ఈ మేరకు నూతన రాజకీయ పార్టీపై గతకొంతకాలంగా వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలి రావాలని కవిత పిలుపునిచ్చారు. జయశంకర్ పేరు పెట్టుకుంటామని చెప్పారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఒక ఆడబిడ్డగా ఈ పార్టీని పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను.. నిజామాబాద్ మట్టి మంచిది.. ఇక్కడ తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయామన్నారు. రోజూ ప్రజల అవస్థలు చూస్తున్నామని కవిత వ్యాఖ్యానించారు. కచ్చితంగా ఒక కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ మెచ్చేలా ఆ పార్టీ ఉండాలని అభిప్రాయపడ్డారు. సర్వోదయ తెలంగాణ రావాలని కవిత పేర్కొన్నారు. మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్దాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా రాబోతోంది. ప్రజా సమస్యలపై వెంటపడి అడగాలి. ఎంపీ అర్వింద్ మతిమరుపు నాయకుడు. రైల్వే ఓవర్ బ్రిడ్జల జాప్యానికి నేనే కారణం అన్నారు. ఆయన వచ్చాక ఏం చేస్తున్నారు. అవసరమైతే ఢిల్లీలో లాబీ చేస్తా, గల్లీలో పని చేస్తా' అని కవిత స్పష్టం చేశారు.



# అమరావతి తీర్మానం ఓ డ్రామా

### ప్రజలను మభ్య పెట్టే ఎత్తుగడ
### రైతులను నిండా ముంచి మభ్య పెట్టారు
### అవినీతి నుంచి ప్రజల దృష్టి మళ్లించే యత్నం
### అసెంబ్లీ తీర్మానం సరే..మండలిలో ఎందుకు చేయడం లేదు
### మీడియా సమావేశంలో తీవ్ర విమర్శలు చేసిన వైసిపి నేత సజ్జల

**అమరావతి**

అమరావతి కోసం అసెంబ్లీలో తీర్మానం అన్నది చంద్రబాబు డ్రామా అని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. ఇది ప్రజలను మభ్యపెట్టడానికి చేస్తున్న ఎత్తుగడ అని సజ్జల ధ్వజమెత్తారు. అమరావతి కోసం అసెంబ్లీలో చంద్రబాబు తీర్మానం పెట్టడంపై సజ్జల అనేక ప్రశ్నలు సంధించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమరావతి పేరిట అవినీతి నుంచి, రైతులకు పరిష్కారం కాని అంశాల నుంచి పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. అమరావతి కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? , ఎవరు అభ్యంతరం చెప్పారు, ఎవరు అడ్డంకులు చెప్పారన్న దానికి చంద్రబాబు వివరణ ఇవ్వాలన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి, అంతా చేసేశానని చంద్రబాబు చెప్పుకోవాలని అనుకుంటున్నారు. అసెంబ్లీతో పాటు, మండలిని కూడా సమావేశపరచాలి కదా?, కానీ, అమరావతి లో చంద్రబాబు అవినీతి, వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నిస్తారనే మండలిని పిలవటం లేదా అని నిలదీసారు. శాశ్వత రాజధానిని నిర్మించి, ప్రజలకు వేగంగా అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచన చంద్రబాబు ఎప్పుడూ చేయలేదు, అలాకాకుండా రాజధాని అంశాన్ని శాశ్వత కామధేనువుగా మార్చాడు, అమరావతిలో చంద్రబాబు అవినీతి యజ్ఞం చేస్తున్నారు' అని సజ్జల మండిపడ్డారు. ఋాజధాని విషయంలో చంద్రబాబుకు ఆచరాణాత్మక ధోరణి ఇప్పటికీ లేదు. వైఎస్సార్‌సీపీ అభివృద్ధి వికేంద్రీకరణలో అమరావతికీ స్థానం ఉంది, అయితే ఇదంతా గతంలో జరిగిన పరిణామాలు. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వచ్చారు, వచ్చాక కూడా ఏమీ చేయడం లేదు. చంద్రబాబు ఊహాజనిత రాజధాని, దానికయ్యే ఖర్చు ఎంత అవుతుంది అన్నదానిపై మేం ప్రశ్నలు వేశాం. అంతే తప్ప అమరావతి ప్రాంతానికి ఎప్పుడూ జగన్ వ్యతిరేకం కాదు. అందుకనే 2019లో అధికారంలోకి రాకముందే జగన్ ఇక్కడ ఇల్లు కట్టుకున్నారు. అమరావతి ప్రాంతానికి వైఎస్సార్‌సీపీ ఆ రోజూకాని, ఈ రోజుకాని ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. మేం అభ్యంతరం వ్యక్తం చేసేది అవినీతి మీద, దోపిడీ మీద. రైతుల సమస్యలను ఇప్పటికీ పరిష్కరించలేదు. పిల్లల పెళ్లిళ్లు కూడా రైతులు చేయలేకపోతున్నారు. చంద్రబాబు ప్రణాళిక ప్రకారం కనీస మౌలిక సదుపాయాల కోసం రూ.2 లక్షల కోట్లు కావాలి. 2014-19లో ఐదేళ్లలో ఖర్చు చేసింది రూ.5వేల కోట్లే. ఇప్పుడు కూడా చేసింది ఏమీ లేదు. ఇప్పుడు చదరపు అడుగుకు రూ.19వేల వరకూ పెంచారు. అమరావతిలో పాత బిల్డింగులు కాక, ఈ రెండేళ్లలో కొత్తగా కట్టారా?, మళ్లీ డిజైన్ల పేరిట రూ.400 కోట్లు ఖర్చుచేస్తున్నారు. 2018లో టెండర్లు ఖరారై, పనులు ప్రాంభమైన వాటికి కూడా మళ్లీ టెండర్లు పిలిచారు. కాంట్రాక్టర్లతో గూడు పుఠానీ చేశారు. అందరికీ 4శాతం కంటే ఎక్కువ టెండర్లు ఖర్చు పెట్టారు. చంద్రబాబు తీరును చూసి, అమరావతి పేరిట చేసిన దోపిడీని




చూసి రాష్ట్రం భయపడతోంది. చంద్రబాబు సృష్టించిన అవినీతి ఊబిలో రాష్ట్రం ఎక్కడకు పోతుందో తెలియడంలేదు. ప్రజల సొమ్ము, రాష్ట్ర వనరులను పీల్చి పిప్పిచేస్తున్నారు. ప్రజల భవిష్యత్తును, రాష్ట్ర భవిష్యత్తును చీకట్లో పెడుతున్నారు. అమరావతి గురించి ఆర్టీఐ కింద ప్రశ్నలు వేసినా సమాచారం ఇవ్వడంలేదు. అమరావతి పనుల్లో ఎక్కడా పారదర్శకత లేదు. ఈ విడతలో రూ.9వేలకోట్లు తెచ్చి, రూ.5వేల కోట్లు మొబలైజేషన్ అడ్వాన్స్‌లు ఇచ్చారు. సుమారు 47వేల కోట్లకు శాంక్షన్లు ఇచ్చారు. దీనిపై ఎవరైనా ప్రశ్నిస్తే.. అమరావతికి వ్యతిరేకం అని ముద్ర వేస్తున్నారు. ఋాజధాని ప్రాంతానికి కనెక్టివిటీకోసం ఏమైనా చేశారా?, ఇప్పటికీ కరకట్ట రోడ్డే కదా గతి. వచ్చినా వెస్ట్రన్ బైపాస్ కూడా పూర్తిచేసింది వైఎస్సార్‌సీపీ హయాంలోనే కదా. పనులు ఏమీ చేయకపోయినా, ప్రజలను నిరంతరం భ్రమల్లో పెట్టాలన్నదే చంద్రబాబు ప్లాన్. మొదటి రోజు నుంచి ఇప్పటివరకూ అమరావతి విషయంలో వివరాలు ప్రభుత్వం బయటపెట్టగలదా?, మొదటి విడత భూములు తీసుకున్న రైతులకే ఏమీ చేయలేదు. కాని, రెండో విడత అంటూ మళ్లీ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అమరావతిలో జోరుగా జరుగుతున్న పనులు కేవలం చంద్రబాబు ఇల్లు మాత్రమే. అమరావతి పేరుమీ అప్పులు తెస్తున్నారు, మొబలైజేషన్ అడ్వాన్స్‌లు ఇస్తున్నారు, కమీషన్లు కొట్టేస్తున్నారు. రైతులకు ఇచ్చిన ప్లాట్లను ఎందుకు అభివృద్ధి చేయడం లేదు?, దీనికి ఎవరు అడ్డుపడ్డారు.

చెరువుల్లో కూడా రైతులకు ప్లాట్లు ఇచ్చి వారిని నట్టేటా ముంచారు. ఎవరైనా దీన్ని ప్రశ్నిస్తే.. మళ్లీ వారిమీద ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారు. చంద్రబాబుకు ఇన్‌కంట్యాక్స్ నోటీసులు అమరావతి పనుల కమీషన్లకు సంబంధించే వచ్చాయి. రూ.2వేల కోట్ల అవినీతిపై ఆరోజు ఇన్‌కంట్యాక్స్ నోటీసులు వచ్చాయి. చంద్రబాబు పీఏ శ్రీనివాస్‌కు కమీషన్లు, లంచాలు వెళ్లాయని ఆ నోటీసుల్లో ఉంది. ఈ నోటీసులపై విచారణ ఆగిపోయింది. అమరావతిలో చంద్రబాబు అవినీతికి నిదర్శనానికి ఈ నోటీసులే. అమరావతి నిర్మాణాలు, అంచనాలు, అప్పులు చూస్తే ప్రజల గుండెలు అదిరిపోతున్నాయి. సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ అంటూనే అప్పులు చేస్తున్నారు. అమరావతిలో చంద్రబాబు. కట్టాలనుకుంటున్న భవనాల నిర్వహణ ఖర్చులు వింటేనే ప్రజలకు భయం వేస్తోంది. ఆచరాణాత్మకంగా, వాస్తవిక దృక్పథంతో చంద్రబాబు ఆలోచన లేదు. పనులు కన్నా, భ్రమలను కలిగిండచమే చంద్రబాబు ఉద్దేశం. చంద్రబాబు గతంలో చెప్పిన హైపర్ లూప్ ఏమయ్యింది?, అమరావతిలో ఒలింపిక్స్ ఏమయ్యాయి?' అని సజ్జల ప్రశ్నించారు. అమరావతి పేరుతో రైతుల సమస్యల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అమరావతి కోసం అసెంబ్లీలో తీర్మానం అన్నది చంద్రబాబు డ్రామా అని విమర్శించారు. అందుకే 2019 లో అధికారంలోకి రాకముందే మాజీ సిఎం వైసిపి జగన్ మోహన్ రెడ్డి ఇక్కడ ఇల్లు కట్టుకున్నారని తెలియజేశారు. అమరావతి కోసం తీర్మానం చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? అని ప్రశ్నించారు. అసెంబ్లీతో పాటు, మండలిని కూడా సమావేశపరచాలని కదా? అని అన్నారు. రాజధాని పేరుతో చంద్రబాబు చేస్తున్న దోపిడీపైనే వైసిపి అభ్యంతరం చెప్పింది అని అన్నారు. ప్రజల్ని మభ్య పెట్టడానికి ప్రభుత్వం చేస్తున్న ఎత్తుగడ అని సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు.

## మార్కాపురం మృతులకు కేబినేట్ సంతాపం

### మృతుల కుటుంబాలకు 5లక్షల చొప్పున పరిహారం
### క్షగాత్రులకు 2 లక్షల పరిహారం ఇవ్వాలని నిర్ణయం

**అమరావతి,**

:ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఏపీ కేబినెట్ భేటీలో చర్చించారు. మృతుల కుటుంబాలకు మంత్రివర్గం ప్రగాఢ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా బస్సు ప్రమాద బాధితులకు ఏపీ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించాలని మంత్రులు, అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. బస్సు ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మార్కాపురం మండలం రాయవరం సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 14 మంది సజీవ దహనం అయ్యారు. ప్రైవేటు బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో 14 మంది చనిపోగా.. 21 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రులకు తరలించారు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

## రాంగ్‌రూట్‌లో వచ్చి ఢీకొన్న వాహనాలు

### జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ వెల్లడి

**మార్కాపురం,**

జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై విచారణ చేస్తున్నామని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు. ఘటన జరిగిన సమయంలో బస్సు రాంగ్ రూట్‌లో ఉన్నట్టు ప్రాథమికంగా తెలుస్తోందన్నారు. బస్సు, టిప్పర్ రెండూ రాంగ్ రూట్‌లో ఉన్నాయన్నారు. టిప్పర్ డీజిల్ ట్యాంకర్‌ను బస్సు ఢీకొట్టడం వల్ల మంటలు చెలరేగాయని చెప్పారు. బస్సు స్టీరింగ్ స్ట్రక్ అవ్వడంతో అదుపుతప్పి టిప్పర్‌ను ఢీకొట్టినట్లు డ్రైవర్ చెప్పాడని, దీనిపై పూర్తి స్థాయిలో విశ్లేషించాల్సి ఉందని ఎస్పీ వెల్లడించారు.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం: చింతా డిమాండ్

**కర్నూలు,**

రాష్ట్రంలో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరగడం బాధాకరమని, మృతుల కుటుంబాలకు రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని కేంద్రమాజీ మంత్రి చింతామోహన్ ప్రభుత్వాన్ని కోరారు. మార్కాపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవదహనమైన విషయం తెలిసిందే. కర్నూలు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గల్ఫ్ యుద్ధం జరిగినప్పుడు అప్పటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అక్కడికి వెళ్లి యుద్ధాన్ని ఆపివేశారని, ఆ ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందిందన్నారు. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్రమోదీ యుద్ధం అపే ప్రయత్నం ఎందుకు చేయడం లేదన్నారు. అమరావతిలో రూ.వేల కోట్లు ఖర్చు చేయడం సరికాదన్నారు.

## మార్కాపురం బస్సు ప్రమాదం దారుణం

### బాధ్యుతలపై చర్యలు తప్పవన్న మంత్రి మండిపల్లి

**మార్కాపురం**

: ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన బస్సు ప్రమాద ఘటన బాధాకరమని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం బస్సు ప్రమాద ఘటనా స్థలాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రమాదంలో 13 మంది మరణించారని... మృతుల కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మంత్రి వెల్లడించారు. కర్నూలు ఘటన జరిగిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని.. ట్రావెల్స్ బస్సుల తనిఖీలు నిర్వహిస్తున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ ప్రమాదంలో పలువురు సజీవదహనం కావడం చాలా బాధాకరమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మృతుల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిండు ప్రాణాలు కోల్పోవడం చాలా విషాదకరమన్నారు. గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులకు ఆదేశించారు. ప్రమాదంపై పూర్తి వివరాలు సేకరించాలని వారికి సూచించారు. మృతుల సంఖ్య పెరగ వచ్చంటూ వస్తున్న వార్తలు తనను కలచివేస్తున్నాయని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మార్కాపురంలో జరిగిన బస్సు ప్రమాదంపై మంత్రి వాసంశెట్టి సుభాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఘటనాస్థలిలో బాధితులకు అన్ని రకాల సహాయ చర్యలు అందించాలన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనలు చేశారు.

## పంటపొలాల్లోనే ఏనుగుల తిష్ట

**చిత్తూరు**

: చంద్రగిరి మండలం, ఎగువ కూచివారిపల్లె పంట పొలాల్లో పగలు కూడా ఏనుగులు తిష్ట వేస్తున్నాయి. దీంతో రైతులు విలవిలలాడిపోతున్నారు. కొన్ని రోజులుగా ఏనుగుల మంద గ్రామంలోని పంట పొలాలపై పడి బీభత్సం సృష్టిస్తోంది. సాధారణంగా రాత్రి వేళల్లో వచ్చే ఏనుగులు, ఇప్పుడు ఏకంగా పట్టపగలే పొలాల్లో తిష్టవేస్తుండటంతో రైతులు ప్రాణభయంతో వణికిపోతున్నారు. బుధవారం ఎగువ కూచువారి పల్లె రైతుల పొలాల్లో ఏనుగులు మామిడి తోటలు, ఇతర పంటలను తొక్కి వేయడమే కాకుండా, చెట్ల కొమ్మలను విరిచివేసి భారీ నష్టాన్ని కలిగించాయి. సాగునీటి పైపులను, మోటార్లను సైతం ధ్వంసం చేస్తున్నాయి. అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఏనుగులను అడవిలోకి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. పంట నష్టపోయిన తమకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## ఎర్రచందనం అక్రమ రవాణా కేసు

### వైసిపి నేతకు జైలు శిక్ష విధించిన కోర్టు

**చిత్తూరు,**

శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వైసీపీ నాయకుడికి తిరుపతి ఆర్‌ఎస్‌ఎస్ ఏడీజే కోర్టు జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఎర్రావారిపాలెం మండలం యనమలవారిపల్లెకు చెందిన ఉటుకూరి చెంగల్‌రెడ్డి, తిమ్మసముద్రానికి చెందిన వెంకట్‌రెడ్డి 2015వ సంవత్సరంలో శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డారు. వీరిపై భాకరాపేట స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. చెంగల్‌రెడ్డిపై నేరం రుజువు కావడంతో తిరుపతి ఆర్‌ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి రెండేళ్ళ జైలు శిక్ష, రూ.20 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఇఁబిస2.తూణజరిమానా చెల్లించకపోతే మరో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించాల్సివుంటుందన్నారు. ఈ కీలకమైన కేసు విచారణ, పర్యవేక్షణ, కోర్టు లైజనింగ్‌లో కృషి చేసిన డీఎస్పీ ప్రసాద్, స్పెషల్ ప్రాసిక్యూటర్ అమరనారాయణ, అప్పటి ఎస్ఐ నెట్టి కంఠయ్య, ప్రస్తుత సీఐ సత్యనారాయణ, ఎస్ఐ కృష్ణయ్య, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ హరినాథ్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ నరసింహులును ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు. శిక్ష పడిన చెంగల్‌రెడ్డి భార్య రె÷-డడెమ్మ ప్రస్తుతం ఎర్రావారిపాలెం ఇన్‌చార్జ్ ఎంపీపీగా వుండగా చెంగల్‌రెడ్డి గతంలో మండల వైసీపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ఈయనపై పలు ఎర్రచందనం అక్రమ కేసులు నమోదయ్యాయి.

# ఏపి కేబినేట్ కీలక నిర్ణయాలు

### రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ తీర్మానం
### కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని నిర్ణయం
### 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటు
### వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజులు
### ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ

**అమరావతి**

రాజధాని అమరావతి అంశంపై ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ, దానికి పూర్తిస్థాయిలో చట్టబద్ధత కల్పించేలా మంత్రివర్గం కీలక తీర్మానం చేసింది. గత కొంతకాలంగా సాగుతున్న న్యాయ, పరిపాలన పరమైన చిక్కులను తొలగించి, అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, పాలనపరమైన అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్-5ను సవరించాల్సిందిగా మంత్రివర్గం తీర్మానం చేసింది. కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా నీరుకొండలో ఎస్ఆర్ఎం వర్సిటీ, 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అలాగే రాష్ట్రంలో 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజుల కేటాయింపులపై చర్చించారు. ఖనిజ లీజుల కేటాయింపులో ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50శాతం రాయితీ ఇవ్వనున్నారు. కుప్పం బాలికల పాఠశాలలో పీఈటీ, నర్సు, రికార్డు అసిస్టెంట్ పోస్టుల మంజూరుకు ఆమోదం ఇచ్చింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చేసింది. జలవనరుల శాఖలో వివిధ ప్రాజెక్టుల ఆధునికీకరణ, మరమ్మతులకు పరిపాలన అనుమతులు ఇచ్చారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నది. ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. కొత్త రాజధానిగా సీఆర్డీఏ చట్టం పరిధిలోని అమరావతి పేరు చేర్చాలని క్యాబినెట్ తీర్మానించింది. 28న అసెంబ్లీలో 4 గంటలపాటు చర్చించి తీర్మానించాలని నిర్ణయించింది. రాజధాని చరిత్రను ప్రజలకు తెలియ జేయాలని సీఎం చంద్రబాబు క్యాబినెట్‌కు సూచించారు. క్యాబినెట్ సమావేశంలో భాగంగా విద్యుత్ వ్యవస్థపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏప్రిల్ 5 నుంచి 14 లోపు ప్రతి నియోజకవర్గంలో 2 వేల చొప్పున సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. పీఎం కుసుమ్ ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థల్ని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ల వద్ద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాంకేతికత అందిపుచ్చుకుంటూ సంస్కరణలు తీసుకొస్తూ విద్యుత్‌శాఖ ముందుకెళ్లాలని సూచించారు. ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోంది. కేంద్ర సాయం అప్పులు, వడ్డీలు కట్టేందుకే సరిపోతోంది. క్లిష్టపరిస్థితు ల్లోనూ సంక్షేమం అందిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం. కేంద్ర పథకాలను ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నాం. ఈ పార్లమెంట్ భేటీలోనే రాజధానిగా అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లు పెడతారు' అని సీఎం చంద్రబాబు అన్నారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ట్రంప్ మూర్ఖానికి ప్రపంచ దేశాలు మూల్యం !

అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ సంవత్సరపు అతిపెద్ద విలన్లుగా ప్రపంచంలో అవతరించారు. తమ యుద్ధ దాహానికి ప్రపంచాన్ని బలి తీసుకున్నారు. ఆయుధ సంపత్తి ఉందికదా అని ఇరాన్‌పై విచ్చలవిగిగా జరిపిన బాంబు దాడిలో ఇప్పటికే ఇరాన్ బాగా దెబ్బతింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు కూడా దెబ్బిన్నాయి. ఈ క్రమంలో ఏం సాధించారో ట్రంప్ ప్రపంచానికి చెప్పాలి. గతంలో ఇరాక్‌లో ఇలాంటి దడి చేసి సద్దాం హెస్సేన్‌ను ఉరేశారు. ఇక్కడ ఖమేనీని చంపేశారు. వీరి యుద్ధాలు ప్రపంచానికి సంకటంగా మారాయి. ట్రంప్ తీరుతో ప్రపంచం కొరివితో తలగోక్కున్నట్లుగా తయారయ్యింది. ఇరాన్‌ను లొంగదీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతు న్నాయని, ఐదు రోజులపాటు యుద్ధానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమకూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. మీరు దాడులు మొదలు పెట్టి మీరే షరతులు పెడతారా అని నిలదీసింది. మేమూ షరతలు పెడతామని చెప్పింది. మొత్తమ్మీద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేద ని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది. ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. ట్రంప్ తీరుపై స్వదేశంలోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇజ్రాయిల్ కోల్పోయిందేమీ లేదు క ఆనీ, అమెరికా భారీగా నష్టాన్ని మూటగట్టుకుంది. ఓ రకంగా చెప్పాలంటే యుద్ధంలో ఇరాన్ గెలిచిందనే చెప్పాలి. ఇరాన్ మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా-ఇజ్రాయెల్ లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతామని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్పు పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్ధాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది. అంతులేని యుద్ధాలకు ముగింపు పలుకుతానని, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది. స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్ధాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారుతోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి



రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ఎ÷-లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి. ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి. ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేతృత్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు. గల్ఫ్ మొత్తానికి యుద్ధాన్ని విస్తరిస్తుందని ట్రంప్, నెతన్యాహు ఊహించి ఉండరు. ఇక హొర్ముజ్ జలసంధిని అడ్డుకోవటం ద్వారా ఇరాన్ తన వద్ద ఉన్న బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం మీద పడింది. దీనికి ట్రంప్ దూకుడే కారణం. ప్రపంచం యావత్తూ గ్యాస్, ఇంధనాల కొరతతో అల్లుడుతోంది. ఆయా దేవాల ఆర్థిక స్థితి దారుణంగా పడిపోయింది. ఇప్పట్లో ఈ నష్టాల నుంచి కోలుకోవడం ఎవరికైనా కష్టమే.---

# ప్రజా సమస్యలపై పార్లమెంటులో గళమెత్తిన ఎంపీ వంశీకృష్ణ

## ప్రజా సమస్యలపై ఘాటైన ప్రశ్నలు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 27:**

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలపై, ఇంధన ధరల పెరుగుదలపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్ శుక్రవారం వేదికగా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత 10 సంవత్సరాల్లో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తక్కువగా ఉన్నప్పటికీ, దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉండడం సాధారణ ప్రజలపై భారంగా మారిందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకంగా, క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 50--60 డాలర్ల మధ్య ఉన్న సమయంలో సైతం



పెట్రోల్ ధర లీటర్‌కు 100 రూపాయలు వరకు పెరగడం అన్యాయమని విమర్శించారు. ఈ కాలంలో ప్రభుత్వం సుమారు 25 నుండి 30 లక్షల కోట్ల రూపాయల వరకు పన్నుల రూపంలో వసూలు చేసిందని, ఆ డబ్బు ఎక్కడ వినియోగించబడిందో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎల్పీజీ గ్యాస్ కొరతపై వస్తున్న నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. దేశంలో కేవలం ఒక నెలకు సరిపడే గ్యాస్ నిల్వలు మాత్రమే ఉన్నాయనే వార్తలు ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ సహా తెలంగాణలో పెట్రోల్ బంక్‌ల వద్ద ప్రజలు పెద్ద ఎత్తున చేరడం, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఈ పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొని, ప్రజల్లో నమ్మకం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలను పానిక్ మోడ్‌లోకి నెట్టే విధంగా పరిస్థితులు మారకూడదని, సరఫరా వ్యవస్థను బలోపేతం చేసి, ఇంధన ధరలను తగ్గించే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## బీబీనగర్ మండలంలో ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు

**అక్షర కలం బీబీనగర్**

బీబీనగర్ మండలంలోని కొండ మడుగు, రుద్ర వెల్లి, రాఘవాపురం, పల్లెగూడం గ్రామాల్లో శుక్రవారం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా



జరిగాయి. ఈ కల్యాణ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి, పొట్టొల్ల శ్యాం గౌడ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాఘవపూర్ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, ఉపసర్పంచ్ సిలివేరు కవిత మహేష్ , రుద్రవెల్లి సర్పంచ్ జిల్కపల్లి సరళ అశోక్ రెడ్డి , పల్లెగూడం సర్పంచ్ అప్పారెడ్డి బలరామిరెడ్డి , నాయకులు బండారి ఆగమయ్య గౌడ్, గ్రామ పాలక వర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు ఆపడం సరికాదు

## ఎస్సిఈయు (సిఐటియు) రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి, అల్లి రాజేందర్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 27:**

కార్మిక సంఘాలపై అపవాదులు వేసి మెడికల్ బోర్డు ఆపడం సరికాదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్ తెలిపారు. శుక్రవారం శ్రీరాంపూర్ లోని ఆర్కే న్యూటెక్ గనిని యూనియన్ గని పిట్ కార్యదర్శి పెరుక సదానందం ఆధ్వర్యంలో సందర్శించి, గని లో విధులు నిర్వహిస్తున్న ట్రామర్, లైన్ మెన్, సపోర్ట్ మెన్ కార్మికులను కలుసుకొని, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ, తాజాగా అసెంబ్లీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సింగరేణిలో మెడికల్ బోర్డు నిలిచిపోవడానికి కార్మిక సంఘాలు చేసిన ఫిర్యాదులే కారణం అంటూ, కార్మిక సంఘాలను బదనం చేసేలా మాట్లాడే విధానాలు మానుకోవాలని హితవు చేశారు. మరోవైపు గత ప్రభుత్వంలో జరిగిన మెడికల్ బోర్డులో అత్యధిక మంది ఇన్వాల్యుడేషన్ అయ్యారని, కొత్త ఉద్యోగాలు రావడం వలన సంస్థపై ఆర్థిక భారం పడుతున్నదన్నట్లు చెబుతున్న ఉపముఖ్యమంత్రి సంస్థపై అంతలా ప్రేమ ఉంటే సింగరేణికి ప్రభుత్వం ద్వారా, ఇతర సంస్థల ద్వారా వచ్చే బకాయిల చెల్లింపుపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలవడానికి భూపాలపల్లి సభలో ఎన్నికల్లో మెడికల్ బోర్డు ఆపలేదని, పెట్టిస్తామని చెప్పి, తీరా మున్సిపల్ ఎన్నికల్లో గెలిచాక, ఇప్పుడు అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి కార్మిక సంఘాల ఫిర్యాదులే కారణమంటూ చెప్పడం సింగరేణి కార్మికుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి నిదర్శనమని ఎద్దేవా చేశారు. అసలు ఇప్పటివరకు



మెడికల్ బోర్డు లో జరిగిన అవినీతికి పాల్పడ్డ వారిని ఎందుకు పట్టుకోలేకపోయారో, వారితో ఈ ప్రభుత్వానికి ఏమైనా సంబంధాలు ఉన్నాయోమో అని సందేహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంతో కలిసి బొగ్గు గనుల వేలంలో పాల్గొన్న భట్టి విక్రమార్క అసెంబ్లీలో మాట్లాడిన మాటలు చూస్తుంటే, కార్మిక సంఘాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల తీరు ఒకటిగానే ఉన్నట్లుగా కనబడుతున్నదని, కేంద్రంలో లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తున్నామని చెప్తు, రాష్ట్రంలో అధికారంలో ఉండి కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న లేబర్ కోడ్ లను అమలు చేయమని కేరళ తరహాలో ప్రకటించి, తీర్మానం చేసి పంపడానికి వెనకడుగు వేయడం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ఒకటేనని అర్థమవుతుందని ఆరోపించారు. నైనీ ప్రాజెక్టు ఓపెన్ చేసినప్పుడు గొప్పలు చెప్పుకునోళ్లు అందులోని అవకతవకల నిందలు ఎవరి మీద వేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలు ఎప్పుడైనా జరుగుతున్న అవినీతిపై ముందుగానే ఆరోపణలు, హెచ్చరికలు చేస్తాయని, వాటిని పట్టించుకోక పెద్దవయ్యాక వాటిని రాజకీయంగా వాడుకుంటూ కార్మిక సంఘాలను, కంపెనీని బదనాం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్మిక సంఘాలను బద్నాం చేసే ఈ పద్ధతి మార్చుకొని, కంపెనీ భవిష్యత్తు పెంచే చర్యలు తీసుకోవాలని, గత పది నెలలుగా జరగని మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలవెన్స్ లపై ఐటీ మాఫీ వేజ్ బోర్డు ఒప్పందం అమలుకు యాజమాన్యం రాష్ట్రప్రభుత్వం ఆదేశానుసారం చేస్తామంటే అప్పుడు ఒప్పుకొని ఇప్పుడు రాజకీయ జోక్యం వద్దంటూ మాట్లాడటం ఏఐటియుసి ద్వంద విధానానికి నిదర్శనమని విమర్శించారు. గత సంవత్సర కాలంగా స్ట్రక్చరల్ సమావేశాల ఒప్పందాలు అమలు కాకుంటే అన్ని సంఘాలను కలుపుకొని చేస్తామని చెప్తూ, కాలం గడుపుతూ, ఇప్పుడు ఒంటరిగా ఆందోళన చేస్తున్నారని, వెంటనే అన్ని సంఘాలను కలుపుకొని సమ్మె నోటీసు ఇచ్చి పెద్దన్న పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్, అల్వాల అభిలాష్, లింగమూర్తి, పోలు సంపత్, రమేష్ కార్మికులు పాల్గొన్నారు.

## గాంధీమాసానిపేట్ ఘనంగా సీతారాముల కళ్యాణం

**ఎల్లారెడ్డి, మార్చి -27 ( అక్షర కలం )**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని రామాలయంలో సీతారాముల కళ్యాణ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. శుక్రవారం సీతారాముల కళ్యాణానికి వేల సంఖ్యలో భక్తులు వచ్చి కళ్యాణం తిలకించారు. పంతులు వేద మంత్రాలతో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. శ్రీరామ జయ రామ జయ జయ రామ అంటూ భక్తుల కీర్తనకతో ప్రాంగణం మార్మోగింది.



## కూలిన కళ్యాణోత్సవ వేదిక

### ఎమ్మెల్యే వేములకు తృటిలో తప్పిన ప్రమాదం

**నల్లగొండ,**

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశంకు తృటిలో ప్రమాదం తప్పింది. కేతేపల్లి మండలం బండపాలెంలో శ్రీరామనవమి వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. శ్రీసీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదిక అకస్మాత్తుగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు ఈ వేడుకల్లో పాల్గొని వెళ్లిన కొద్దిసేపటికే ఈ ప్రమాదం జరిగింది. సీతారాముల కల్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఇలాంటి సమయంలో వేదిక కూలడంతో భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే ఈ అపశృతి జరిగిందంటూ తీవ్రంగా విమర్శించారు.

## వరంగల్ రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

**వరంగల్,**

కాజీపేట-వరంగల్ రైల్వే స్టేషన్ల మధ్య రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 35-40 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి ఏపీ ఎక్స్‌ప్రెస్ కిందపడి మృతి చెందాడు. రైలు కింద పడటంతో తలకు, ఇతర శరీర భాగాలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు క్రీమ్ కలర్ ఫార్మల్ ప్యాంట్, యాష్ / బ్లూ కలర్ ఫుల్ షర్ట్ ధరించి ఉన్నాడు. సుమారు 5 అడుగుల 6 అంగుళాల ఎత్తు, ఎరుపు వర్ణం, నల్లని తల వెంట్రుకలు, గడ్డం, మీసాలు కలిగి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కుడి చేతి పైన ఇంగ్లీష్ పచ్చబొట్టు తప్ప మరే ఇతర ఆధారాలు లభించలేదు. రైల్వే అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

ఆట



# ఐపీఎల్ 2026లో కొత్త రూల్..




## బంతి మార్పుపై బీసీసీఐ కీలక నిర్ణయం

**ఐపీఎల్ 2026 సమరానికి కౌంట్‌డౌన్ మొదలైపోయింది. మార్చి 28 నుంచి మైదానంలో పరుగుల వరద పారనుంది. ప్రతి ఏటా ఐపీఎల్‌లో ఏదో ఒక కొత్త నిబంధన వచ్చి ఆటతీరును మార్చేస్తుంటుంది. గతంలో వచ్చిన ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ లాగా ఈసారి భారీ మార్పులేవీ లేకపోయినా, బౌలర్లకు ముఖ్యంగా సెకండ్ ఇన్నింగ్స్ వేసే టీమ్స్‌కు ఊరటనిచ్చేలా బీసీసీఐ ఒక సరికొత్త బాల్ రూల్‌ను తీసుకొచ్చింది. ఈ నిబంధన వల్ల మ్యాచ్‌లు మరింత ఆసక్తికరంగా మారనున్నాయి. క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. ఐపీఎల్ 2026లో బంతి వినియోగానికి సంబంధించి అంపైర్లకు మరిన్ని అధికారాలు కల్పించారు. మ్యాచ్ జరుగుతున్నప్పుడు బంతి ఎక్కడైనా పోయినా లేదా దాని ఆకారం పూర్తిగా దెబ్బతిన్నా, అంపైర్లు వెంటనే దాన్ని మార్చేయవచ్చు. అయితే, ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే.. పాత బంతికి బదులు కొత్త బంతిని ఇవ్వరు.**

ఆ బంతి ఎన్ని ఓవర్ల పాటు వాడబడిందో, దాదాపు అదే స్థితిలో ఉన్న మరో పాత బంతిని అంపైర్లు ఎంపిక చేస్తారు. ఈ నిర్ణయం తీసుకునే ముందు బ్యాటర్లకు, ఫీల్డింగ్ కెప్టెన్‌కు అంపైర్లు సమాచారం అందిస్తారు. రాత్రి పూట జరిగే మ్యాచ్‌లలో సెకండ్ ఇన్నింగ్స్ బౌలింగ్ చేసే జట్లకు మంచు అనేది పెద్ద శాపంగా మారుతుంటుంది. బంతి తడిచిపోవడం వల్ల బౌలర్లకు గ్రిప్ దొరకదు, ఫలితంగా బ్యాటర్లు సులభంగా పరుగులు చేసేస్తారు. ఈ సమస్యను పరిష్కరించడానికి బీసీసీఐ ఒక వినూత్న నిబంధన తెచ్చింది. దీని ప్రకారం, రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేసే జట్టు 10 ఓవర్లు ముగిసిన తర్వాత ఒక్కసారి బంతిని మార్చమని అంపైర్లను కోరవచ్చు. ఈ అవకాశం ఇన్నింగ్స్ మొత్తంలో కేవలం ఒక్కసారి మాత్రమే ఉంటుంది. దీనివల్ల బౌలర్లు మంచు ప్రభావాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చు. బంతి మార్చమని కోరడానికి ఫీల్డింగ్ జట్టు ఒక ముఖ్యమైన షరతును పాటించాల్సి ఉంటుంది. బంతిని కేవలం ఓవర్ పూర్తయిన తర్వాతే మార్చాలి. ఓవర్ మధ్యలో బంతిని మార్చడానికి అంపైర్లు అనుమతించరు. అంతేకాకుండా, బంతిని మార్చడానికి మంచు ఉండాలనే నిబంధన ఏమీ లేదు. కేవలం బంతి పట్టు దొరకడం లేదని లేదా పరిస్థితి బాగోలేదని భావిస్తే కెప్టెన్ ఈ అభ్యర్థన చేయవచ్చు. అయితే, ఈ సందర్భంలో కూడా అంపైర్లు పాత బంతికి దాదాపు దగ్గరగా ఉండే మరో బంతినే ఇస్తారు తప్ప సరికొత్త బంతిని ఇవ్వరు. ఫీల్డింగ్ టీమ్ అడిగినప్పుడు కాకుండా, ఒకవేళ మ్యాచ్ మధ్యలో బంతి పరిస్థితి మరీ దారుణంగా తయారైందని అంపైర్లు భావిస్తే, వారు తమకు తోచినప్పుడు బంతిని మార్చే అధికారం కలిగి ఉంటారు. ఐపీఎల్ వంటి హై వోల్టేజ్ టోర్నమెంట్‌లో ప్రతి పరుగు, ప్రతి వికెట్ ముఖ్యం కాబట్టి, ఆటలో పారదర్శకత, సమానత్వం కోసం ఈ రూల్స్ తీసుకొచ్చారు. ముఖ్యంగా టాస్ గెలిచి సెకండ్ బ్యాటింగ్ ఎంచుకునే జట్లకు ఉన్న అడ్వాంటేజ్‌ను ఈ రూల్ కొంతవరకు అడ్డుకునే అవకాశం ఉంది, దీనివల్ల పోటీ మరింత రసవత్తరంగా మారుతుంది.

# రింకూ సింగ్‌కు ప్రభుత్వ ఉద్యోగం!

టీమిండియా సెన్సేషన్ రింకూ సింగ్‌కు ప్రభుత్వ ఉద్యోగం ఖరారైనట్లు తెలుస్తోంది. ఉత్తర ప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం రింకూ సింగ్‌ను రీజినల్ స్పోర్ట్స్ ఆఫీసర్‌గా నియమించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 గెలుచుకున్న భారత జట్టులో రింకూ కనబరిచిన అద్భుత ప్రదర్శనతో పాటు అతని అంకితభావానికి గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉద్యోగం ఇవ్వనున్నట్లు ఇండియా టుడే పేర్కొంది. ఈ మెగా టోర్నీ సమయంలోనే రింకూ సింగ్ తండ్రి మరణించిన సంగతి తెలిసిందే. భారత జట్టు తరఫున టీ20 ప్రపంచకప్ ఆడుతూనే రింకూ సింగ్.. గ్రేటర్ నోయిడాలో క్యాన్సర్‌తో చికిత్స పొందిన తన తండ్రి వద్దకు నిరంతరం ప్రయాణాలు చేయాల్సి వచ్చింది. చివరకు ఆయన మరణించినా.. రింకూ సింగ్ కార్యక్రమాలను ముగించుకొని వెంటనే జట్టులో చేరాడు. ఉత్తరప్రదేశ్‌లో రీజినల్ స్పోర్ట్స్ ఆఫీసర్ పోస్ట్ గ్రూప్–ఏ కిందికి వస్తుంది. జీతం, అలవెన్సులతో కలిపి రూ.56,100 నుంచి రూ.1,77,500 చేతికి అందుతుంది. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో అద్భుత ప్రదర్శన కనబరిచిన తమ క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు నగదు బహుమతులు, ప్రతిష్టాత్మక క్రీడా పురస్కారాలను అందజేస్తామని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. లోక్ భవన్‌లో జరిగే సన్మాన వేడుకలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ నియామక పత్రాలను అందజేస్తారు.



# శ్రేయస్ అయ్యర్ టీమిండియా తదుపరి టీ20 కెప్టెన్

ఐపీఎల్ 2026 సీజన్‌లో కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ మెరుగైన ప్రదర్శన కనబరిస్తే టీమిండియా తదుపరి టీ20 సారథిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా అభిప్రాయపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2028లో టీమిండియాను నడిపించే అవకాశాన్ని కూడా అయ్యర్ అందుకోవచ్చని జోస్యం చెప్పాడు. 2028 ఒలింపిక్స్ వరకే సూర్యకుమార్ యాదవ్ టీమిండియా టీ20 కెప్టెన్‌గా కొనసాగుతాడని, ఆ ఈవెంట్ తర్వాత టీమిండియా మేనేజ్‌మెంట్ కొత్త కెప్టెన్‌ను అన్వేషించే అవకాశం ఉందన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్ నేపథ్యంలో జియో హాట్‌స్టార్ షోలో మాట్లాడిన ఆకాష్ చోప్రా.. అయ్యర్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. 'శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీ కెరీర్ ఢిల్లీ క్యాపిటల్స్‌తో మొదలైంది. ఢిల్లీ క్యాపిటల్స్‌ను ప్లే ఆఫ్స్ చేర్చిన అయ్యర్.. కేకేఆర్‌కు టైటిల్ అందించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు తీసుకెళ్లాడు. ఐపీఎల్ 2021 సమయంలో అయ్యర్ గాయపడగా..రిషభ్ పంత్‌ను ఢిల్లీ కెప్టెన్‌ను చేసింది. కెప్టెన్సీపై ఉన్న ఆసక్తితో ఢిల్లీని వీడిన అయ్యర్.. ఇతర జట్లలో తన సత్తాను నిరూపించుకున్నాడు. 2024లో కేకేఆర్‌కు టైటిల్ అందించినా.. గంభీర్ కారణంగా అతనికి రావాల్సిన గుర్తింపు రాలేదు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA




# రామ్‌చరణ్ కంటికి స్వల్ప సర్జరీ

'పెద్ది' సినిమా షూటింగ్‌లో యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తుండగా రామ్ చరణ్ కంటికి గాయం కావడంతో, మెగా కుటుంబంతో పాటు అభిమానుల్లోనూ కొంత ఆందోళన నెలకొంది. అయితే, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఈ సర్జరీ విజయవంతమైంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా డాక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ సమయంలో తమకు కలిగిన ఆందోళనను డాక్టర్ తన మాటలతో, పనితనంతో పోగొట్టారని ఆయన వివరించారు.డాక్టర్ సుధాకర్ ప్రసాద్ గారు, చరణ్ కంటికి మీరు ఎంతో నైపుణ్యంతో, సకాలంలో సర్జరీ చేసినందుకు ధన్యవాదాలు. తొలుత మాకు కొంత ఆందోళన కలిగినప్పటికీ.. మీరు చెప్పిన మాటలు మా భయాన్ని పోగొట్టి ధైర్యాన్ని ఇచ్చాయి. సకాలంలో స్పందించి చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు అని చిరంజీవి పేర్కొన్నారు. తండ్రిగా తన కొడుకు ఆరోగ్యం పట్ల ఉన్న శ్రద్ధను, వైద్యుడిపై ఉన్న గౌరవాన్ని ఈ పోస్ట్ ద్వారా చిరంజీవి చాటుకున్నారు. సర్జరీ విజయవంతం కావడంతో రామ్ చరణ్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. డాక్టర్ల సూచనల మేరకు కొద్దిరోజుల విరామం తర్వాత ఆయన తిరిగి 'పెద్ది' షూటింగ్‌లో పాల్గొననున్నారు. అయితే, మెగాస్టార్ స్వయంగా అప్‌డేట్ ఇవ్వడంతో అభిమానులు ఊపిరి పీల్చుకుని, రామ్ చరణ్ త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ విషయంలో ఇప్పటికే పెద్ది టీమ్ కూడా స్పందించింది. చరణ్ తిరిగి షూటింగ్‌లో కూడా పాల్గొనబోతున్నట్టుగా తెలిపింది. గాయం చిన్నదే కావడంతో సినిమా పనులకు పెద్దగా ఆటంకం కలగదని రామ్ చరణ్‌తో పాటు చిత్ర యూనిట్ భావిస్తోంది. ఏప్రిల్ 30న పెద్ది రిలీజ్ కానుండగా.. వీలైనంత త్వరగా షూటింగ్ ఫినిష్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.




# వివక్ అగ్నిహోత్రి మూవీ...ఆపరేషన్ సిందూర్

ది వ్యాక్సిన్ వార్' వంటి వివాదస్పాద చిత్రాలతో సంచలనం సృష్టించిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రకటించాడు. 'ఆపరేషన్ సిందూర్' అనే టైటిల్‌తో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం కోసం ఆయన ప్రముఖ నిర్మాత భూషణ్ కుమార్‌తో (టీ–సిరీస్) చేతులు కలిపినట్లు తెలుస్తుంది. ఈ చిత్రం రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ కేజేఎస్ 'టైనీ' ధిల్లాన్ రాసిన పుస్తకం ఆధారంగా తెరకెక్కుతోంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు, భారత సాయుధ దళాలలోని వివిధ విభాగాలు సమన్వయంతో సాగించిన లోతైన పరిశోధనల ఆధారంగా ఈ కథను రూపొందించారు. కేవలం శబ్దం చేయడం కోసం కాకుండా, వాస్తవాలను క్లారిటీతో, సినిమా మాయాజాలంతో ప్రపంచానికి చాటి చెప్పడమే తమ లక్ష్యమని వివేక్ అగ్నిహోత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. పల్లవి జోషి, వివేక్ అగ్నిహోత్రి తమ 'ఐ యామ్ బుద్ధ' ప్రొడక్షన్స్‌పై టీ–సిరీస్‌తో కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు



# తెరపైకి మరో రామాయణ కావ్యం

వాల్మీకి రామాయణ పోస్టర్ విడుదల భారతీయ ఇతిహాసం రామాయణాన్ని వెండితెరపై మరోసారి ఆవిష్కరించేందుకు సిద్ధమవుతుంది జాతీయ అవార్డు గ్రహీత, దర్శకురాలు భావనా తల్వార్. ఆమె దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం 'వాల్మీకి రామాయణం'. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ గురువారం విడుదల చేశారు. భక్తి మరియు భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా ఉన్న ఈ పోస్టర్ ప్రస్తుతం సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో శ్రీరాముడి పాదాలను చూపించడం విశేషం. 'పర్వతాలు ఉన్నంత కాలం, నదులు ప్రవహించినంత కాలం రామాయణం జీవించే ఉంటుంది' అనే శక్తివంతమైన క్యాప్షన్‌తో ఈ పోస్టర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. చాలా ఏండ్ల తర్వాత భావనా తల్వార్ మెగాఫోన్ పట్టి ఈ సినిమా తెరకెక్కిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైన్ చేస్తుండగా.. బినోద్ ప్రధాన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. రసూల్ పూకుట్టి సౌండ్ డిజైన్ అందిస్తున్నాడు. ఆనంద్ నీలకంఠన్ మరియు చంద్రప్రకాష్ ద్వివేది కథను అందిస్తున్నారు. మరోవైపు ఈ భారీ పౌరాణిక చిత్రం గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# చౌటుప్పల్ పట్టణంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

## పట్టువస్త్రాలు సమర్పించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు

అక్షరకలం చౌటుప్పల్





యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు. శ్రీరామనవమి వేడుకలకు హాజరైన పుణ్య దాంపతులకు ఘన స్వాగతం పలికారు. మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులు శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకల పాలకవర్గ సభ్యులు.పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.పట్టు వస్త్రాలు సమర్పించిన దంపతులకు వేద ఆశీర్వచనం చేసారు అర్చకులు. అనంతరం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి లో శ్రీ రామనవమి వేడుకల్లో పాల్గొని తన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో భక్తులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ వాహనం ఢీకొని వ్యక్తి మృతి

## ప్రమాదం కేశాపురం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు (54) దుర్మరణం





మిర్యాలగూడ మార్చి 27 అక్షర కలం

మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిస్టాపురం గ్రామం వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కేశాపురం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు (54) ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో తన టీవీఎస్ ఎక్సెల్ (టూ 05 ఖీూ 2776) ద్విచక్ర వాహనంపై మిర్యాలగూడ వైపు వెళ్తున్నారు.అదే దిశలో వెనుక నుంచి అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన టిప్పర్ వాహనం (( 0326 ూచీ 9134జ) వెంకటేశ్వర్లు ప్రయాణిస్తున్న వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన తలకు శరీరానికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు.సమాచారం అందుకున్న మిర్యాలగూడ రూరల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. టిప్పర్ డ్రైవర్ అతివేగం మరియు అజాగ్రత్త వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ మేరకు రూరల్ ఎస్.హెచ్.ఓ (రాూ) కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

# చిట్యాలలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



అక్షర కలం : చిట్యాల

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో స్థానిక శివాలయం ప్రాంగణంలో శ్రీరామన వేడుకలు తెలంగాణ రాష్ట్ర దూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం శ్రీరామ నామం తో మార్మోగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గుండబోయిన శ్రీ లక్ష్మి సైదులు, శివాలయ చైర్మన్ రంగా వెంకన్న, వార్డ్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనంపల్లిలో మంచినీటి మోటార్ ప్రారంభం: సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్

అక్షరకలం దేవరకొండ



మండల పరిధిలోని మైనంపల్లి గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు స్థానిక గ్రామ పంచాయతీ ప్రత్యేక చొరవ తీసుకుంది. మైనంపల్లి హెచ్ ఆర్ డి కాలేజీ గేట్ సమీపంలో నివసిస్తున్న ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన నూతన మంచినీటి మోటార్‌ను ఎమ్మెల్యే బాలు నాయక్ గారి సూచనల మేరకు, స్థానిక సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ గురువారం పాలకవర్గ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంసింగ్ నాయక్ మాట్లాడుతూ, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో గ్రామంలోని అన్ని ప్రాంతాలకు తాగునీరు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు మంచినీటిని వృథా చేయకుండా, ఎంతో పొదుపుగా వాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామాభివృద్ధికి పాలకవర్గం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలు నాయక్, వార్డు సభ్యులు కొర్ర కిషన్ నాయక్, కొర్ర బద్దు సునీత, కొర్ర లక్ష్మి ప్రశాంత్, పులిజాల సంతోష వెంకట్, పులిజలా నాగరాజు, వడిత్య స్నేహ వినోద్ పాల్గొన్నారు. వీరితో పాటు లైన్ మెన్ శివ, వార్డు ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరై సంతోషం వ్యక్తం చేశారు.

# రెండవ భద్రాద్రిగా "రామగిరి" అభివృద్ధి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## వచ్చే వైకుంఠ ఏకాదశికి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం

## నెల రోజుల్లో స్థల సేకరణ పూర్తి చేసి పనులు ప్రారంభం

## సొంత ఖర్చులతో 4 వేల మందికి అన్నదానం చేసిన మంత్రి

## వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం.. పాల్గొన్న మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం









నల్గొండలోని రెండవ భద్రాద్రిగా వెలుగొందుతున్న రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి వచ్చే సంవత్సరం శ్రీరామనవమి నాటికి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని శుక్రవారం నల్గొండ పట్టణంలోని రామగిరి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో మంత్రి పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తమ నివాసం నుంచి బాజా బాజా భజంత్రీలతో స్వామివారి కల్యాణోత్సవానికి ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చారు. అనంతరం స్వామివారి కల్యాణోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా జరిగింది. సీతారాముల కళ్యాణోత్సవం తిలకించిన అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు మీడియాతో మాట్లాడుతూ రామగిరి దేవాలయానికి ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు తరలివస్తారని చెప్పారు.రెండవ భద్రాద్రి పేరు స్వార్థకం అయ్యేలా రామగిరి శ్రీ సీతారామచం ద్రస్వామి దేవాలయాన్ని అదే స్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని, వైకుంఠ దర్శనం, ఉత్తర ద్వార దర్శనం వంటి సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.దర్శన మార్గాల విస్తరణ కోసం అవసరమైన స్థల సేకరణకై ఇప్పటికే చర్చలు జరుపుతున్నామని, నెల రోజుల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. రామగిరి రామాలయానికి గొప్ప చరిత్ర ఉందని గుర్తుచేస్తూ, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అలాగే, దేవాలయ భూములకు ఇబ్బంది కాకుండా నేషనల్ హైవే మార్గాన్ని బైపాస్ ద్వారా మళ్లించామని పేర్కొన్నారు.

### నల్గొండ పట్టణ ప్రజలు శ్రీరాముని కృపతో సుఖ : సంతోషాలతో ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి సహకారంతో రామగిరి రామాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఉత్తర ద్వార దర్శనానికి కృషి చేస్తానని చెప్పారు. కళ్యాణోత్సవం అనంతరం నవమి వేడుకల సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన సొంత ఖర్చులతో 4 వేల మందికి ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ధర్మకర్తలు, ఆలయ ఈవో జయరామయ్య, స్థానిక కార్పొరేటర్ యామ కవితా దయాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ , తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, 47వ డివిజన్ కార్పొరేటర్ అబ్బగోని కవిత రమేష్ గౌడ్, అర్చకులు షటారి, రఘు, గిరి, పలువురు కార్పొరేటర్లు, ఈశ్వర్ రెడ్డి, రాజేష్, సుజాత, బోనగిరి ప్రభాకర్, వంగాల అనిల్ రెడ్డి, పాదం అనిల్ భక్తులు ,ప్రజలు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# వైభవంగా "శ్రీరామనవమి" వేడుకలు

## రామగిరి రామయ్యకు కలెక్టర్ 'పట్టు' కానుక

### క్యాంప్ కార్యాలయంలో మేళతాళాల మధ్య వేద పండితులకు తలంబ్రాల అప్పగింత

### జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్





అక్షరకలం నల్గొండ

నల్గొండ జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో, ఆనందోత్సాహలతో ఉండేలా, జిల్లా మరింత అభివృద్ధి సాధించేలా ఆశీర్వదించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ శ్రీ సీత రామచంద్ర స్వామిని ప్రార్థించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం తన క్యాంపు కార్యాలయ వద్ద నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో నిర్వహించే కళ్యాణోత్సవానికి ఆయన జిల్లా యంత్రాంగం తరఫున పూజాది కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. పట్టు వస్త్రాలు, తలంబ్రాలను తలపై పెట్టుకొని మేళతాళాలతో వచ్చి క్యాంపు కార్యాలయంలో ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా యంత్రాంగం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు,తలంబ్రాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. నల్గొండ జిల్లా మరింత అభివృద్ధి సాధించి జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా సీతా రామచంద్ర స్వామి ఆశీర్వదించాలని కలెక్టర్ ప్రార్థించారు.

## సీతారాముల ఆశీస్సులు ప్రజలపై ఉండాలి: మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



అక్షరకలం దేవరకొండ

లోక కళ్యాణం కోసం సీతారాములు చేసిన త్యాగాలు రాబోయే తరాలకు ఆదర్శనీయమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవరకొండ పట్టణంలోని కోదండ రామాలయం, 4వ వార్డులోని హరిహర దేవస్థానంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. చైత్ర శుద్ధ నవమి రోజున సీతారాముల కళ్యాణాన్ని జరుపుకోవడం మన సంప్రదాయమని, వారి పవిత్ర బంధం అజరామరమని కొనియాడారు. భక్తి భావం, ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ సీతారామచంద్రుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, మండల అధ్యక్షులు టి.వి.ఎన్ రెడ్డి, కౌన్సిలర్ పొట్ట మురళి, గాజుల ఆంజనేయులు, వనం జగదీశ్వర్, పగిడిమర్రి నాగరాజు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు నిర్వాసిత రైతులకు రూ. 3.04 కోట్ల పరిహారం అందజేత: ఎమ్మెల్యే బాలు నాయక్



అక్షరకలం దేవరకొండ

శివన్నగూడెం ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో వర్కాల గ్రామానికి చెందిన 15 మంది రైతులకు రూ. 3 కోట్ల 4 లక్షల 50 వేల విలువైన నష్టపరిహారం చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భూములు కోల్పోయిన ప్రతి రైతుకు న్యాయం చేస్తామని, పరిహారంతో పాటు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని స్పష్టం చేశారు. ఎస్ఎల్బీసీ, డిండి ఎత్తిపోతల పథకాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి, ఎమ్మార్వో విజయలక్ష్మి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగభూషణం, సర్పంచులు కాసారపు శ్వేత, కుర్మేటి పుష్పలత, రైతులు పాల్గొన్నారు.

## ధర్మబద్ధమైన జీవనమే శ్రీరాముడికి ఇచ్చే నిజమైన నివాళి: ఎమ్మెల్యే బాలు నాయక్

అక్షరకలం దేవరకొండ



శ్రీరాముడు ధర్మానికి ప్రతీక అని, ఆయన చూపిన సత్యనిష్ఠ, నీతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో ఆయన పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాముని జీవితం మనకు కర్తవ్యబోధను నేర్పుతుందని, సమాజంలో పరస్పర గౌరవం, సహనం పెంపొందించుకోవాలని కోరారు. ఆదర్శవంతమైన పౌరుల సమిష్టి కృషితోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లవచ్చని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలందరి ఇళ్లలో సుఖశాంతులు, ఐశ్వర్యం నెలకొనాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రామ భక్తులు పాల్గొన్నారు.



## బంజారా భవన్ అభివృద్ధికి రూ. 20 లక్షలు: ఎమ్మెల్యే బాలు నాయక్



అక్షరకలం దేవరకొండ

గిరిజన సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం కొండమల్లెపల్లి పట్టణ కేంద్రంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న బంజారా భవన్ ప్రహరీ గోడ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బంజారా భవనం సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా మారుతుందని, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనే తమ లక్ష్యమని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ డా. వేణుందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు డా. వేమన్ రెడ్డి, బంజారా సంఘం నాయకులు లాలు నాయక్, సురేష్ నాయక్,ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో గాయపడ్డ బాలుని కుటుంబాన్ని పరామర్శించిన భువనగిరి ఎంపీ, ఎమ్మెల్యేలు

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని తారక రామ నగర్ లో గురువారం వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి కన్ను కోల్పోయిన మూడేళ్ల బాలుడు ప్రియాన్స్ కుటుంబాన్ని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు శుక్రవారం పరామర్శించారు. డిల్లీలో ఉన్న పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫోన్ చేసి బాలుని తండ్రి రాహుల్ తో మాట్లాడారు. బాలుని వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని, ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలున్ని, అతని కుటుంబాన్ని పరామర్శించారు ఇది చాల భాదాకరమైన సంఘటన అని అన్నారు. కుక్కల బెడదపై అసెంబ్లీ లో కూడా చర్చించడం జరిగిందన్నారు. వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ చేపట్టేందుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.





## ధర్మబద్ధమైన జీవనమే శ్రీరాముడికి ఇచ్చే నిజమైన నివాళి: ఎమ్మెల్యే బాలు నాయక్





అక్షరకలం దేవరకొండ

శ్రీరాముడు ధర్మానికి ప్రతీక అని, ఆయన చూపిన సత్యనిష్ఠ, నీతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో ఆయన పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాముని జీవితం మనకు కర్తవ్యబోధను నేర్పుతుందని, సమాజంలో పరస్పర గౌరవం, సహనం పెంపొందించుకోవాలని కోరారు. ఆదర్శవంతమైన పౌరుల సమిష్టి కృషితోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లవచ్చని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలందరి ఇళ్లలో సుఖశాంతులు, ఐశ్వర్యం నెలకొనాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రామ భక్తులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణ మన బాధ్యత: ఎస్సై అజ్మీరా రమేష్

### రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం: గుమ్మడవల్లిలో 'మిషన్ ట్రిబుల్ ఆర్' అవగాహన సదస్సు

అక్షరకలం దేవరకొండ

రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మిషన్ ట్రిబుల్ ఆర్' (వీఅంంఅశీఅ ===) కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు, ముఖ్యంగా యువతకు రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై అజ్మీరా రమేష్ మాట్లాడుతూ, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడం వల్లే అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన చెందారు. మిషన్ ట్రిబుల్ ఆర్ ముఖ్య ఉద్దేశ్యం ప్రమాదాలను తగ్గించి ప్రాణాలను కాపాడటమేనని ఆయన వివరించారు. ముఖ్యంగా:ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలి. మద్యం సేవించి వాహనాలు నడపరాదు. అతివేగం, మైనర్ డ్రైవింగ్ ప్రాణసంకటమని హెచ్చరించారు. పోలీస్ శాఖకు చెందిన కళాకారుల బృందం తమ ఆట, పాటల ద్వారా రహదారి నిబంధనలపై ప్రజలను చైతన్యపరిచారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కుటుంబ బాధ్యతలను వివరిస్తూ వారు ప్రదర్శించిన ప్రదర్శనలు గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మట్టి మనుషులు రోడ్డు ప్రమాదాల బారిన పడితే ఆ కుటుంబం ఎదుర్కొనే ఇబ్బందులను కళ్ళకు కట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ యువకులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. ప్రమాద రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## మిర్యాలగూడ లో సీతారాముల కళ్యాణం వేడుకలు లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి డీఎస్పీ రాజశేఖర్ రాజు



మిర్యాలగూడ మార్చి27 అక్షర కలం

శ్రీరామ నవమి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీ కి చెందిన శ్రీ కోదండ రామాలయం దేవాలయం నందు నిర్వహించిన శ్రీ సీతా రాముల వారి కల్యాణ మహోత్సవం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వారి రాధయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ దేశిడి శ్రీలేఖ శేఖర్ రెడ్డి, డీఎస్పీ రాజశేఖర్ రాజు , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ నూకల వేణుగోపాల్ రెడ్డి గాయం ఉపేందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న- జగిని వెంకన్న



అక్షర కలం నల్గొండ

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలలో జగిని వెంకన్న పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కల్యాణం కోసం జరిగిన ఈ మహోత్సవంలో భక్తులతో కలిసి పాల్గొనడం సంతోషకరమని, అనంతరం షాప్ యజమానుల ఏర్పాటు చేసిన అన్నదాన వితరణ కార్యక్రమంలో ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, పాల్గొని అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాప్ యజమానులు, గుమస్తాలు పాల్గొన్నారు.

## భువనగిరి లో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు

యాదాద్రి భువనగిరి అక్షర కలం

శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు శుక్రవారం భువనగిరి పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగాయి. భువనగిరి పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర ఆలయంలో, ఖిలా నగర్ లోని శ్రీ సీతారామాంజనేయ సహిత శ్రీ సంతోషిమాత ఆలయంలో, రామ్ నగర్ లోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు కమనీయంగా జరిగాయి.వేదపండితుల మంత్రోచ్చారణ లతో ,భక్తులు భక్తి శ్రద్ధలతో కళ్యాణ మహోత్సవ వేడుకలను తిలకించారు. ఈ కళ్యాణ వేడుకల కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు,ఆలయ ధర్మకర్తలు కాల్య స్వాతి,బచ్చురాజు, సోమ రవీందర్ రెడ్డి, వేద పండితులు కప్పగంతుల



నాగరాజు శర్మ, తదితరులు పాల్గొనగా , ఖిలా నగర్ లోశ్రీ సీతారామాంజనేయ సహిత శ్రీ సంతోషిమాత ఆలయ చైర్మన్ సురేష్, మున్సిపల్ కౌన్సిలర్లు పచ్చల జగన్మోహన్, జాలిగం విఘ్నేష్, చల్లగురుగుల కృష్ణవేణి రఘుబాబు, బెండె స్వరూప, నాకోటి నాగు, నాయకులు పోత్నక్ ప్రమోద్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కూర వెంకటేష్ పోలా శ్రీనివాస్ గుప్తా, కుమార్, ఎండీ మజహర్ పాషా, తాడూరి నర్సింహ, తాడెం రాజశేఖర్, మాయ దశరథ, రత్నపురం బలరాం, గంగరాజు సతీష్ బ్రదర్స్ , దేవరకొండ నర్సింహ చారి తదితరులు పాల్గొన్నారు.



# బార్ అసోసియేషన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### నూతనంగా ఎన్నికైన కమిటీ కి అభినందనలు

### ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి

యాదాద్రి భువనగిరి అక్షర కలం




యాదాద్రి భువనగిరి జిల్లాలో నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కమిటీ సభ్యులకు,ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి శుక్రవారం శు భాకాంక్షలు తెలిపారు. బార్ అసోసియేషన్ల లో పేరుకుపోయిన, పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కారం కోసం చిత్తశుద్ధితో నూతన పాలక వర్గం ఐక్యంగా కృషి చేయాలని ఆయన కోరారు. జిల్లాలో ప్రధానంగా సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో, ఇరుకు భవనాల్లో కోర్టులు నడవడంతో క్లైంట్లు అడ్వకేట్ లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నూతన కోర్టు భవనాల సముదాయాలను పూర్తిచేసే విధంగా కమిటీలు తగిన పరిశీలన చేయాలని అన్నారు. జిల్లాలో వివిధ కోర్టులలోఉద్యోగుల, సిబ్బంది పోస్టులను త్వరితగతిన భర్తీకి కృషి చేయాలని, జిల్లాకు రావలసిన లేబర్, ఫ్యామిలీ, ఎస్సీ ఎస్టీ, జువైనల్, వినియోగదారుల కోర్టులు వచ్చే విధంగా కృషి చేయాలని, జిల్లాలో వివిధ కోర్టుల్లో న్యాయమూర్తులు లేకపోవడంతో కేసులు పెండింగ్లో ఉంటున్నాయని భర్తకి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ లు జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్కదువ్వ సోమయ్య, అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడక మోహన్, పాల్వంచ జగతయ్య, ఎండి నేహాల్, సహాయ కార్యదర్శులు సీసా శ్రీనివాస్, సూదగాని శ్రీహరి, చింతల రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ వైభోగం

మందమర్రి, మార్చి 27 అక్షర కలం ప్రతినిధి:





శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని పట్టణం, మండలంలోని పలు దేవాలయలలో శుక్రవారం సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఎంతో వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. పట్టణంలోని అంగడి బజార్ శివకేశవ ఆలయం, యాపల్ రామాలయం, 3వ జోన్ రామాలయం, పాలచెట్టు పంచముఖి ఆంజనేయ స్వామి దేవస్థానం, మార్కెట్ ప్రాంతంలోని సాయి బాబా, హనుమాన్ దేవాలయం, పాత బస్టాండ్ అభయాంజనేయ స్వామి ఆలయం, మండలంలోని చిర్రకుంట, పొన్నారం, ఆదిల్ పేట్ తదితర వైష్ణవ ఆలయాలలో వైభవోపేతంగా సీతారాముల వివాహ వేడుకలు నిర్వహించారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా ఆలయాలను శోభాయసుందరంగా అలంకరించారు. ఉదయం నుండే భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలయాలకు చేరుకొని, ఆనందోత్సాహాలతో కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. నిర్వహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని చెన్నూరు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి - సరోజ దంపతులు హాజరై పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవానికి అశేష భక్త వాహిని తరలి రాగా, జగదాభిరాముడు సీతమ్మ లకు అభిజిత్ లగ్న సుముహూర్తమున, వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ కళ్యాణాన్ని జరిపించారు. కళ్యాణాన్ని మంత్రి వివేక్ దంపతులతో పాటు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు - భాగ్యలక్ష్మి దంపతులు తిలకించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయం సమీపంలోని మిథిల స్టేడియంలో నిర్వహించిన సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి - సరోజ దంపతులు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు ప్రత్యేకంగా పాల్గొని, స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామివారి కల్యాణానికి హాజరైన వివేక్ దంపతులను, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లను ఆలయ పురోహితుల వేద మంత్రాల నడుమ ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ అభిజిత్ లగ్న సుముహూర్తమున స్వామి వార్ల కళ్యాణం జరిపించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు పట్టణంతో పాటు పలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా సీఐ పర్స రమేష్ నేతృత్వంలో ఎస్సై గోపతి నరేష్ బందోబస్తు నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవానికి మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్, పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, మందమర్రి సిఐ పర్సా రమేష్, పట్టణ ఎస్ఐ గోపతి నరేష్ లతో పట్టణ పుర ప్రముఖులు, ప్రజలు, భక్తులు, హనుమాన్ మాలదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మిర్యాలగూడ లో గ్యాస్ పెట్రోల్, డీజిల్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే డీఎస్పీ మున్సిపల్ కమిషనర్

మిర్యాలగూడ మార్చి27 అక్షర కలం



మిర్యాలగూడ నియోజకవర్గంలో వంట గ్యాస్ సరఫరా, పెట్రోల్, డీజిల్ విక్రయాల తీరును డీఎస్పీ రాజశేఖర్ రాజు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెవిన్యూ అధికారులతో కలసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్వయంగా పర్యవేక్షించారుసామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు.. ఆయన పట్టణంలోని పలు గ్యాస్ గోదాములు,పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం స్టాక్ రికార్డులను పరిశీలించారు. డెలివరీ బాయ్స్, పెట్రోల్ బంక్ సిబ్బంది,ఏజెన్సీ యజమానులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో గ్యాస్ సరఫరా,పెట్రోల్ ,డీజిల్ విక్రయాలలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను,గ్యాస్ ఏజెన్సీలను ఆదేశించారు. స్టాక్ పాయింట్ల వద్ద నిరంతరం నిల్వలు ఉండేలా చూసుకోవాలని, కృత్రిమ కొరత సృష్టించవద్దని సూచించారుసామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ నిత్యావసరాల కొరత సృష్టించాలని చూస్తే సహించేది లేదు. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

## తాటికోల్‌లో మిన్నంటిన రామనామ స్మరణ: ఘనంగా మహా అన్నదానం

అక్షరకలం దేవరకొండ

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని తాటికొల్ గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. సీతారాముల కళ్యాణ మహోత్సవం అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఆంజనేయస్వామి దేవాలయంలో ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. కళ్యాణాన్ని



వీక్షించేందుకు వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. జై శ్రీరామ్ నినాదాలతో గ్రామం మారుమోగింది. శ్రీరాముని కృప అందరికీ కలగాలని, గ్రామం పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకుంటూ ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. గ్రామ యువకులు, పెద్దలు స్వచ్ఛందంగా పాల్గొని భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వడ్డనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తి ప్రపత్తులతో అన్నదాన సేవలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ నిర్వాహకులు అభినందించారు. కులమతాలకు అతీతంగా గ్రామంలోని ప్రజలందరూ ఏకమై ఈ వేడుకను విజయవంతం చేయడం విశేషం.

## బీబీనగర్ శ్రీ వేణుగోపాల స్వామీ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఘనంగా శ్రీ రామనవమి వేడుకలు

అక్షర కలం బీబీనగర్





బీబీనగర్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణం కమనీయంగా జరిగింది. కళ్యాణ వేడుకలు ఆలయ కమిటీ చైర్మన్ టం టం లక్ష్మయ్య మరియు బీబీనగర్ గ్రామపంచాయతి పాలకవర్గం ఆధ్వర్యంలో జరిగాయి. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీబీనగర్ మాజీ ఎంపిపి ఢ మాజీ జడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు , గ్రామ పెద్దలు , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు . శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం పీర్ ఫౌండేషన్ చైర్మన్ పీవీ శ్యామ్ సుందర్ రావు సహకారంతో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని బీబీనగర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి , ఎస్సై రమేష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పొట్ట నవీన్ కుమార్ , కాసుల రఘునందన్ గౌడ్, వెంపటి సుదర్శన్ , దికొండ సత్యనారాయణ పొట్ట భాస్కర్, పొట్ట రాజు, ప్రేమ్ పొట్ట శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కోదండరాం గారిపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు :

## రంగారెడ్డి జీల్లా టిజేఎస్ పార్టీ అధ్యక్షులు దార సత్యం :

**హైదరాబాద్ : మార్చి 27,( అక్షర కలం న్యూస్ ):**

ప్రొఫెసర్ కోదండరామ్ పై అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని తెలంగాణ జన సమితి పార్టీ రంగారెడ్డి జీల్లా అధ్యక్షులు దార సత్యం పేర్కొన్నారు. ఇటీవలే ఫార్మా సిటి, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ భాదితుల సమస్యల పరిష్కారమై రంగారెడ్డి జీల్లా కలేక్టర్ నారాయణరెడ్డి తో టీజేఎస్ చీఫ్ కోదండరాం చర్చించిన విషయము అందరికి విదితమే! కలెక్టర్ తో జరిగిన చర్చలలో కోదండరాం కలేక్టర్ తో కోరింది ఏమిటంటే,.. అథారిటీలో ఉన్న 2 వేల ఎకరాల భూమిని గ్రామ ప్రజల అవసరాలకు రైతులకే పూర్తిగా వదిలి వేయాలని, గ్రీన్ ఫిల్డ్ హైవే గిరిజన భూ భాదితులను కలేక్టరే నేరుగా రైతులతో సంప్రదించిన తరువాతనే ముందుకు వెళ్ళాలనికలెక్టర్ నారాయణ రెడ్డి ని కోదండరాం కోరారు. అయితే కోదండరాం కలెక్టర్ ను కోరిన విధానం ఒకటైతే... కోదండరాం సార్ భూములు కాకుండా రెట్లుపెంచి ఇవ్వాలని అడిగినట్లు ఫార్మా భూ భాదితుల సంఘంలో ఉన్న కొందరు కోదండరాం పై అసత్య ప్రచారాలు ట్రోల్ చేయడం సరికాదని ట్రోల్ చేస్తున్న వారిపై ఘాటుగా స్పందించి ఖండించారు. భూ భాదితుల సంఘంలో ఉండి ఇలాంటి అసత్య ప్రచారాలను, కుట్రలను చేస్తే తిప్పికొడతామన్నారు. ఈ భూ భాదితుల పోరాటంలో కొందరు ఆదిపత్య కులానికి చెందిన వారు పోరాటంలో ముందు వరసలో ఉన్న దళిత పోరాట యోధులను అనిచివేసే కుట్రలు పన్నుతుంటేచూస్తూ ఉరుకోబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు దార సత్యం. ఈ భూ పోరాటం పురుడు పోసుకున్నప్పటి నుండి తమ భూ భాదితులకు అండగా ఉన్న తెలంగాణ రాష్ట్ర సాధకులు కోదండరాం పై మరో సారి అసత్య ప్రచారాలు చేస్తున్న స్థాయి లేని వారికి దార సత్యం హెచ్చరించారు. మొట్టమొదటి ఫార్మా సిటీ భూముల పోరాట విషయమై తొలి పోలిసు కేసు తనదేనని, అట్టి కేసులపై హైకోర్టులో బేల్ కూడా తెచ్చుకొని అత్యధికంగానష్టపోయింది తమ కుటుంబమే అని అసత్య ప్రచారాలు చేసే వారు అది గమనించాలని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి అసత్యాల ప్రచారాల జోలికి పోకుండా భూ పోరాటాల విజయానికి సహకరించాలని దార సత్యం హితవు పలికారు.



# ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన



**మంగపేట, మార్చి 27 ( అక్షర కలం ) :**

శ్రీ రామ నవమి పండుగను పురష్కరించుకుని శుక్రవారం మండలంలో పలు గ్రామాలలో సీతారాముల కల్యాణం అనంతరం ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరిచిన వాహనంలో ఊరేగించారు. కమలాపురంలో శ్రీ సీతారామ చంద్ర దేవస్థానంలో జరిగిన సీతారాముల కల్యాణం అనంతరం ఉత్సవ విగ్రహాల ఊరేగింపు సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో భక్తి గీతాలకు అనుగుణంగా కోలాటం ప్రదర్శించారు. ఊరేగింపు సందర్భంగా కోలాట బృందానికి చెందిన మహిళలు చేసిన కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది.

# ఎర్రబోడులో" కన్నుల పండువగా సీతా రాముల కళ్యాణ మహోత్సవం..

**అక్షర కలం/ కారేపల్లి :**



కారేపల్లి మండలం ఎర్రబోడు గ్రామంలో రామాలయంలో శుక్రవారం శ్రీరామ నవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు నిర్వహించారు. ఉదయం రామాద్రి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. మధ్యాహ్నం సీతారాముల కళ్యాణం వేదమంత్రాల మధ్య జరిగింది. ముత్యాల తలంబ్రాలు చల్లుతూ కళ్యాణం నిర్వహించారు. వందలాది మంది భక్తులు ఈ కల్యాణ మహోత్సవంను తిలకించారు. దైవ దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. జై శ్రీరామ్ నినాదాలతో ఆ ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసారు. భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం ఊరేగింపు చేశారు.

# ప్రజల ఐక్యతను చాటిన శ్రీరామనవమి ఉత్సవాలు:ప్రొఫేసర్ కోదండరాం :

**హైదరాబాద్ : మార్చి 27,( అక్షర కలం న్యూస్ ):**

రాష్ట్రవ్యాప్తంగా జరిగిన శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతను చాటయని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అభిప్రాయపడ్డారు. శ్రీరామ నవమి పురస్కరించుకొని ముషీరాబాద్ నియోజకవర్గం లోని అడిక్మెట్ డివిజన్ అచ్యుత రెడ్డి మార్గ్, మజీద్ గల్లీ స్ట్రీట్ నెంబర్ సెవెన్ లో ఏర్పాటుచేసిన శ్రీరామనవమి కళ్యాణ వేదికలను సందర్శించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ఈ వేడుకలు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలందరూ కలిసి మెలసి ఐక్యతగా పాల్గొనడానికి వేదికలుగా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య, బీసీ జన సమితి రాష్ట్ర కన్వీనర్ జస్వంత్ కుమార్, నగర ఉపాధ్యక్షుడు జయపాల్ రెడ్డి, టీఎస్ కార్యాలయం ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి , నవతెలంగాణ విద్యార్థి సంఘ అధ్యక్షుడు సర్దార్ వినోద్ కుమార్,అడిక్మెట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్, శ్రీరామనవమి ఉత్సవ నిర్వాహకులు రోషం బాలు, రాజ మహేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటరమణ , సత్యనారాయణ అక్కిరాజు భార్గవ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**ముషీరాబాద్ లో**

ముషీరాబాద్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన శ్రీరామనవమి ఉత్సవాలలో తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నగర అధ్యక్షుడు ఎం నరసయ్య, ఉత్సవాల నిర్వాహకులు జి గోపినాథ్ యాదవ్, శివ ముదిరాజ్, పెండ్యాల శ్రీనివాస్ యాదవ్, సతీష్ పాల్గొన్నారు.



# శ్రీరామనవమి ఉత్సవాలలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పటాన్‌చెరు మరియు జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని రామమందిర్, శాంతినగర్, సింఫనీ, ప్రణీత్ నైట్వుడ్స్, నందన్ రతన్ ప్రైడ్, అలీన్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, బండ్లగూడ, శ్రీరామ్‌నగర్ కాలనీ, కృషి డిఫెన్స్, ఇ్రా=, మంజీర ప్రాంతాలలో ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవాలలో బీఆర్ఎస్ నాయకులు, వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ వివిధ ప్రాంతాలలో నిర్వహించిన శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ, శ్రీరామనవమి పర్వదినం భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన రోజు అని తెలిపారు. శ్రీరాముడు ఆచరించిన సత్యం, ధర్మం, న్యాయం ప్రతి ఒక్కరి జీవితానికి ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం పెంపొందేలా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఇంటికి సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం తీసుకురావాలని, ప్రజలందరూ ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అలాగే మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా సభ్యులు, భక్తులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ ప్రచారంలో ఆటో డ్రైవర్లకు అవగాహన, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: ఎస్పై వెంకటేష్ గౌడ్

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, సయ్యద్, మార్చ్, 27)**

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ధన్వాడ టౌన్‌లోలి అరైవ్ అలైవ్' మూడో విడత ప్రచారంలో భాగంగా ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించి, రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించినట్లు ఎస్సై వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించడం, అనుమతించిన పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్ళ రాదని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు (డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్) ఎప్పుడూ తమ వద్ద ఉంచుకోవడం వంటి విషయాలపై వివరించారు.



ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలను మాత్రమే కాకుండా ప్రయాణికుల భద్రతను కూడా కాపాడవచ్చని సూచించారు. అదనపు ప్రయాణికులను ఎక్కించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేస్తూ, అందరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మరియు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# మరికల్ కన్నుల పండుగ శ్రీ రాముల వారి కళ్యాణం ;

## – ఊరేగింపు కార్యక్రమంలో హాజరైన మరికల్ తాసిల్దార్ రామకోటి....

**( అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చ్,27)**





నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో శుక్రవారం నాడు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో రాముల వారి కళ్యాణ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుక కార్యక్రమంలో మరికల్ పట్టణ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం విధుల్లో రథంపై మరికల్ మండల తహసిల్దార్ రామకోటి, మరికల్ సీఐ భగవంతు రెడ్డి, ఎస్సై రాములు ,మరికల్ గ్రామ సర్పంచ్ చెన్నయ్య, ల విగ్రహాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి, మండల నాయకులు బెలగుంది, హరీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కాటెకొండ ఆంజనేయులు, రామకృష్ణారెడ్డి, పెంట మీది రాఘవేంద్ర, ట్రైసన్ రాఘవేంద్ర, పి. రామ కృష్ణ, గోవర్దన్, రఘు నాగరాజు, బొంత మొగులయ్య, ఎల్. రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిలో వైభవంగా సీతారాముల కల్యాణం

**ఎల్లారెడ్డి, మార్చి -27(అక్షర కలం )**





మండల కేంద్రమైన ఎల్లారెడ్డిలో శ్రీరామ నవమి వేడుకలు అంబరాన్నంటాయి. స్థానిక శ్రీ రామాలయంలో సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. శుక్రవారం వేకువజాము నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించిన అర్చకులు, మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో వేద మంత్రోచ్చారణల మధ్య కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. సీతమ్మకు మంగళసూత్ర ధారణ, తలంబ్రాల వేడుకను తిలకించిన భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. తరలివచ్చిన భక్తజనం: ఈ వేడుకలో బజరంగ్ దళ్ కార్యకర్తలు, గ్రామ కమిటీ సభ్యులు, పెద్దలు, యువకులు మరియు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. రామాయణం కేవలం కథ మాత్రమే కాదని, మానవ జీవనానికి అది ఒక మార్గదర్శి అని కొనియాడారు. శ్రీరాముని ఆదర్శాలు, ధర్మనిరతి, నైతిక విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

**అన్నప్రసాద వితరణ:**

కల్యాణం అనంతరం భక్తులందరికీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బజరంగ్ దళ్ కార్యకర్తలు సేవలందించారు. పట్టణమంతా 'జై శ్రీరామ్' నామస్మరణతో భక్తిమయంగా మారింది. వేడుకల్లో భాగంగా నిర్వహించిన భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# విద్యుత్ ఘాతంతో మృతి... దాసు కుటుంబానికి రూ.5 లక్షల సాయం

**మహబూబ్‌నగర్, మార్చి 27. అక్షర కలం :**

జిల్లా కేంద్రంలోని రాంమందిర్ ప్రాంతంలో నాలుగు నెలల క్రితం చోటుచేసుకున్న విషాద ఘటనలో విద్యుత్ ఘాతంతో ప్రాణాలు కోల్పోయిన టంకర గ్రామానికి చెందిన దాసు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించింది. విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన రూ.5 లక్షల సహాయాన్ని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మృతుని భార్య దానమ్మకు చెక్కుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి లభించే ప్రతి



సహాయాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు తౌర్య నాయక్ (ఏడీ), హరినాథ్ చారి (ఏఈ), వెంకటేష్ (సబ్ ఇంజనీర్), ఇతర సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికురాలి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**ఎల్లారెడ్డి, మార్చి -27(అక్షర కలం )**



వెల్లుట్లపేట గ్రామంలో గతంలో పారిశుద్ధ్య కార్మికురాలిగా సేవలందించిన వడ్డే రాజవ్వ శుక్రవారం మరణించగా, ఆమె దహన సంస్కారాల కోసం గ్రామ సర్పంచ్ కొయ్యల వినోద రాజా గౌడ్, ఉప సర్పంచ్ కర్రి చెవుల రాజు యాదవ్, వార్డు సభ్యులు గాండ్ల సాయిరాం, మాజీ వార్డు సభ్యులు కొట్టాల బాలాజీ కలిసి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి సేవ చేసిన ఆమెకు చివరి ఘన నివాళిగా ఈ సహాయం అందించి మానవత్వాన్ని చాటారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

# రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి... తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి.

**తుంగతుర్తి మార్చి 27 (అక్షర కలం)**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం తుంగతుర్తి పోలీసుల ఆధ్వర్యంలో అర్వపల్లి, తుంగతుర్తి రహదారిపై ప్రయాణికులకు రోడ్డు నియమాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రత ప్రమాదాల నివారణకు సంబంధించిన సూచనలు ఎస్ఐ క్రాంతి కుమార్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భద్రతా కార్యక్రమాల గురించి పోలీస్ శాఖ వివరించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. దీనిలో భాగంగానే రోడ్ అవగాహన కార్యక్రమాల ద్వారా వాహనదారులను ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. ప్రమాదాల నివారణకు అవగాహన నియమాలు పాటించడమే ప్రధాన మార్గమని అన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని తప్పుడు మార్గంలో వాహనాలు నడపకూడదని ఎక్కడపడితే అక్కడ రోడ్లు దాటకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మీడియా డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రామ భక్తులకు మజ్జిగ పానకం పంపిణీ




అక్షర కలం / బూర్గంపహాడ్



భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలం భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి రామస్మరణతో విచ్చేయు భక్తులకు బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా డెవలప్మెంట్ సొసైటీ (రిజిస్ట్రేషన్ నెంబర్ 259/2025) ఆధ్వర్యంలో తమ వంతుగా పానకం మరియు మజ్జిగ లను పంపిణీ చేయుట జరిగింది, ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యదారి శివరామకృష్ణ సెక్రటరీ కేసుపాక రాజు మాట్లాడుతూ శ్రీ సీతారాముల కళ్యాణం వీక్షించడానికి నలుమూలల నుండి విచ్చేయు భక్తులకు తమ వంతు సహాయ సహకార్యాల నిమిత్తం భక్తులకు సుమారు ఏడు వందల మందికి పానకం మజ్జిగ పంపిణీ చేయుట మాకు ఎంతో సంతోషంగా ఉందని రాములవారి సేవలో మాకు ఈ భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నామని,ప్రతి సంవత్సరం మా ప్రెస్ క్లబ్ తరఫున శ్రీరామనవమి రోజున రామ భక్తులకు మాకు తోచిన సహాయసహకారాలుఅందిస్తున్నామనితెలియజేశారు,ఇకపైమునుముందు కూడా బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా డెవలప్మెంట్ సొసైటీ ని మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు తీసుకువెళతామని తెలియజేశారు, రాములోరి సేవలో భాగంగా మాకు వెన్నంటి ఉండి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వలదాసు సాలయ్య, వెంకట్, బాబాజీ, రాజేష్, గార్లపాటి సుధాకర్, పాలకుర్తి సుధాకర్, శారద, యదారి దుర్గ, ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం.

అక్షర కలం / ఇల్లందు.



పట్టణంలోని ఎల్లన్న గ్రౌండ్ ఆవరణలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళ భక్తురాళ్ళు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎంతో కోలహాలంగా ఉత్సాహపరితంగా, సీతారామ కళ్యాణ వేడుకలకు భక్తులు నూతన వస్త్రాలు ధరించి సీతారామ కళ్యాణ కార్యక్రమానికి హాజరయ్యారు. సీతారామ కళ్యాణం అనంతరం సుమారు 2000 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మండల ఆర్యవైశ్య నాయకులు పొద్దుటూరు నగేష్, ప్రముఖ విద్యావేత్త అరవపల్లి రామకృష్ణ (ఆర్ కే సర్ ), నరేంద్రుల అను, ఏలుగూరి నగేష్ కుమార్, ,చందా భద్రం, ఎ లుగూరి మధుబాబు, తాటిపల్లి సుబ్బారావు, సైఫా రాజు,గంది సురేష్, మధుబాబు, గౌరీశెట్టి పురుషోత్తం, చందాభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు పట్టణం లోని పలుకూడళ్లలో అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు.

పలు సీతారామ కళ్యాణ వేడుకలలో పాల్గొన్న ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ దంపతులు దొడ్డ కిరణమిత్ర డానియల్ దంపతులు.

అక్షర కలం / ఇల్లందు.

శ్రీరామ నవమి సందర్భంగా ఇల్లందు పట్టణంలోని పలుకూడళ్లలో నిర్వాహకులు సీతారామ కళ్యాణ మహోత్సవాలను ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. సుభాష్ నగర్, బాలాజీ నగర్ ఇందిరానగర్, నిర్వాసితుల కాలనీ, ఆమ్ బజార్, వైశ్య బజార్, బుగ్గ వాగు ప్రాంతం, నెంబర్ 2 బస్తి, గోవింద్ సెంటర్, సత్యనారాయణపురం, కోర్టు ఏరియా, 21,24 ఏరియాలలో పాత ఇల్లందులపాడులోని శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి ఆలయాల్లో శ్రీరామనవమి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖుల ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు



అన్నదానాలు భక్తులకు ఏర్పాటు చేశారు. రెండో వార్డులోని శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి పట్టణ ప్రదమురాలు ఇల్లందు మునిసిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ దంపతులు హాజరయ్యారు.అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ వేడుకలో పాత ఇల్లందులో కులమాతాలకు అతీతంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పలుచోట్ల శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

నేలకొండపల్లి భక్త రామదాసు ధ్యాన మందిరంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి హాజరై, పలుచోట్ల అన్నదానం కార్యక్రమాలు ప్రారంభించిన రామ సహాయం

పాల్గొన్న మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, తదితర నాయకులు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:





ఖమ్మం/నేలకొండపల్లి: శ్రీరామనవమి సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జిల్లాలో పలు ప్రాంతాల్లో శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో పాల్గొని భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు. ఖమ్మం నగరంలో..: శ్రీనగర్ కాలనీ 7, 18 డివిజన్లలో, సాయి గణేష్ నగర్‌లలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి హాజరై పూజల్లో పాల్గొన్నారు. నేలకొండపల్లిలోని ప్రసిద్ధ భక్త రామదాసు ధ్యాన మందిరంలో.. జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని సీతారాములకు మంగళ హారతులు సమర్పించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించగా, ఎంపీ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని అందజేశారు. పిల్లలు, మహిళలు, వృద్ధులతో మమేకమై వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు, నాచేపల్లి, మంగాపురం గ్రామాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని, అన్నదానాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..: భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇటువంటి పండుగలు సమాజంలో ఐక్యత, భక్తి భావాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

**రెండు కుటుంబాలకు ఎంపీ పరామర్శ:**

నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావుకు ఇటీవల మోకాలి ఆపరేషన్ జరగగా.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం వివరాలు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాకా శ్రీనాథ్ తండ్రి వాకా రంగయ్య ఇటీవల మరణించగా.. ఎంపీ వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో...: ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిన అనిత, కార్పొరేటర్ నీరజ, కౌన్సిలర్ వెంకటరెడ్డి, మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, కొప్పుల చంద్రశేఖర్, నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, బొడ్డు బొందయ్య, టీపీసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, విప్లవ్, ఎనగండ్ల నాగేశ్వరరావు, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ, అయోధ్య, నాగ ప్రసాద్, పలువురు సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా పాల్గొని పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పణ మూడు వందల యాభై ఒక్క కోట్లతో ఆలయ విస్తరణ తొలిదశ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం

అక్షర కలం / భద్రాచలం





భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఈసంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్రముఖ్యమంత్రిఎనుములరేవంత్ రెడ్డి సతీ సమేతంగా ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భద్రాచలం మిథిలా స్టేడియంలో నిర్వహించిన శ్రీ సీతా రామచంద్ర స్వామివారితిరుకళా ణ్యమహోత్సవం వేలాది భక్తుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వంతరపునముఖ్యమంత్రి దంపతులు స్వామి,అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు.ముత్యాలతలంబ్రాలు సమర్పించారు.మిథిలాస్టేడియంల ోశ్రీరామచంద్రస్వామి,సీతమ్మవారికిపూజాకార్యక్రమం,అలంకరణ,తదితర కార్యక్రమాలు నిర్వహించి పెళ్లి కొనసాగించారు.శాస్త్రోక్తంగానిర్వహించిన పూజా కార్యక్రమాలు,వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది.ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా అన్ని కార్యక్రమాలను నిర్వహించారు. భద్రాచలం ఆలయం సర్వాంగ సుందరంగా అలంకరించబడగా, భక్తులరాకపోకలతోక్షేత్రంకిక్కిరిసిప ోయింది.తెలుగురాష్ట్రాలనల ుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దర్శనం కోసం భారీగా తరలివచ్చి దర్శనం పొందారు. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు విస్తృతఏర్పాట్లుచేపట్టారు.త్రాగునీరు,అన్న ప్రసాదం,వైద్య శిబిరాలు, భద్రతాఏర్పాట్లుపకడ్బందీగానిర్వహించడంతోభక్తులుఎలాంటిఇబ్బందులులేకుండాస్వామివారినిదర్శించుకున్నారు.అంతకుముందు ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించు కున్నారు. అనంతరం ఆలయం వద్ద మూడు వందల యాభై ఒక్క కోట్లతో చేపట్టిన ఆలయ అభివృద్ధి తొలిదశ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈకార్యక్రమంలోడిప్యూటీముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి,మంత్రులుపొంగులేటిశ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ,ఎంపీపోరికబలరా ంనాయక్,న్యాయమూర్తులు,ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా అయ్యర్, ఎండోమెంట్ కమీషనర్ హన్మంత రావు, జిల్లా కలెక్టర్ అంకిత్,ఎస్పీ రోహిత్ రాజ్,పీఓ బి.రాహుల్, అదనపు కలెక్టర్లు విద్యా చందన, వేణుగోపాల్,సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ,ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు,ఇతర ప్రజా ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు,మీడియా ప్రతినిధులు, లక్షలాది మంది భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు మగువ నూతన క్లబ్ నియామకం.

తొలి అధ్యక్షురాలుగా వన్నం నాగదేవి

మొదటి రోజే రూ,25 వేల ఆర్థిక సాయం...

అక్షర కలం/ పినపాక.

లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో నూతనంగా మహిళల లయన్స్ క్లబ్ ను ఏర్పాటు చేశారు. స్థానిక సత్యభాస్కర థియేటర్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు మగువ పేరుతో 25 మంది మహిళా సభ్యులతో మణుగూరు నూతన లేడీస్ క్లబ్ అధ్యక్షురాలుగా వన్నం నాగదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.సెక్రటరీగా మేదరమెట్ల లక్ష్మీ ట్రెజరర్ గా గాజుల నాగేశ్వరీ లచే 320 ఈ లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్మోహన్ రేపాల పదవి ప్రమాణ స్వీకారం చేయించారు.ప్రమాణ స్వీకారం అనంతరం క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. సమాజంలోని నిరుపేద మహిళలకు ఆరోగ్యపరమైన,విద్యార్థినులకు విద్యకు సంబంధించిన వాటికి తమ సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామన్నారు.అన్ని రంగాలలో ముందు ఉంటున్న మహిళలు సమాజసేవలో కూడా ముందుకు రావాలని అభిప్రాయపడ్డారు.

**తొలిరోజే రూ,25 వేల ఆర్థిక సాయం**

తొలిసారిగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పడిన లయన్స్ క్లబ్ ఆఫ్ మగువ ఆధ్వర్యంలో మణుగూరులోని విఠల్ రావు లో క్యాన్సర్ తో బాధ పడుతున్న పడాల సాయి కుమార్ కుటుంబానికి 25 వేల రూపాయల నగదును లేడీస్ క్లబ్ ఏర్పాటు అయిన తొలిరోజే అందజేసి మగువల ఔదార్యాన్ని చాటారు. కార్యక్రమంలో 320 ఈ డిస్ట్రిక్ట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లు కాపా మురళి కృష్ణ,అమృతవల్లి కోటేశ్వర రావు,సి హెచ్.శివ ప్రసాద్,లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారి శెట్టి హరిబాబు, గాజుల రమేష్, గాజుల పూర్ణ చందర్ రావు,చంద్ర మోహన్,జెడ్ సి మొత్తంశెట్టి నాగేశ్వరరావు,కార్యదర్శి శ్రీనివాస్,ట్రెజరర్ నాగేశ్వర రావు, శ్రీరాములు,డాక్టర్ సమ్మయ్య,లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి,లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం, లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా, లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు సభ్యులు పాల్గొన్నారు.






# కన్నుల పండువగా రాములోరి కళ్యాణం

అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి పోటెత్తిన భక్త జనం





మంగపేట, మార్చి 27 ( అక్షర కలం ) :

శ్రీరామ నవమి సందర్భంగా ములుగు జిల్లా మంగపేట మండలంలోని పలు గ్రామాలలోని రామాలయాలు, ఆంజనేయ స్వామి ఆలయాలలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. మంగపేట మండలంలోని కమలాపురంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం, పాత ఊరులోని ( వేప చెట్టు దగ్గర ) శ్రీ సంజీవ అంజనేయ స్వామి ఆలయం, బోరు నర్సాపురంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం, చెరుపల్లిలోని కోదండ రామాలయం, తిమ్మంపేటలోని రామాలయం, రాజుపేటలోని రామాలయం, జిల్లా సరిహద్దు గ్రామమైన అకినేపల్లి మల్లారం గ్రామంలోని రామాలయంలో జరిగిన రాములోరి కళ్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. శ్రీరామ నవమిని పురష్కరించుకుని కమలాపురంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం శ్రీనివాసాచార్యులు, ఆలయ అర్చకులు ప్రతాపురం వంశీ కుమారాచార్యులు, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు ఈశ్వరానందశర్మ, ఆయా ఆలయాలలో ఆయా ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ కాలము , ప్రబోధకి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేద మంత్రాల నడుమ శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా పలు ఆలయాలలో ఆలయ కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి భక్త జనం పోటెత్తారు. ఆయా ఆలయాలలో జరిగిన రాములోరి కళ్యాణం, పానక ప్రసాద వితరణ, అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ఆయా ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లను చేశారు.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

- స్వామివారి పల్లకి సేవ....- అన్నదాన కార్యక్రమం....

- భారీగా తరలివచ్చిన భక్తులు....

(అక్షర కలం, నారాయణపేట, జిల్లా రిపోర్టర్,మార్చి 27,)







నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలో చిత్తనూరు గ్రామ సమీపంలోనిఎర్రగుట్ట శ్రీశ్రీశ్రీ రామాలయంలో శుక్రవారం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవాలయం పూజారి లక్ష్మారెడ్డి, ఆధ్వర్యంలో శ్రీ రాముల వారి కళ్యాణం మహోత్సవం కన్నుల పండుగగా ఘనంగా జరిపించారు. ముందుగా స్వామివారి పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించి, అనంతరం కళ్యాణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ విషయమై నిర్వాహకులు, పూజారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, శనివారం రామాలయంలో శ్రీరాముని పట్టాభిషేకం ఉంటుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన భక్తులను గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా, మరికల్ సీఐ, భగవంతు రెడ్డి, మరికల్ ఎస్సై రాములు విచ్చేశారు. అనంతరం భక్తులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆగ్రో ఇండస్ట్రీస్ అధినేత (భవన రాజశేఖర్), గ్రామ సర్పంచ్ మురళి, తదితరులకు శాలువాలతో కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో, దేవాలయ పూజారి, గ్రామ సర్పంచ్ మురళి యాదవ్, ధర్మకర్త , లక్ష్మారెడ్డి, టీ వై పి ఎస్, రాష్ట్ర అధ్యక్షులు, కుత్తడి కుమార్, జయంతి ఆగ్రో రైస్ మిల్ అధినేత భావన రాజశేఖర్, జయసింహారెడ్డి, ఎం, శేఖర్ రెడ్డి జనార్దన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, తిమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, మాధవరెడ్డి, కిష్టయ్య ప్రభాకర్ ప్రభాకర్ , దేవేందర్ రెడ్డి, రామిరెడ్డి, బి. శేఖర్ రెడ్డి, జగన్ రెడ్డి, రాజేందర్, జయసింహారెడ్డి, శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, మరికల్ మాజీ సర్పంచ్ కే గోవర్ధన్ వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు హాజరైయ్యారు.

# రంగారెడ్డి జీల్లా ఎస్సీ నిరుద్యోగ యువత నుండి నూతన యూనిట్ల ఏర్పాటు కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం:

రంగారెడ్డి జీల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జొన్నల పద్మావతి :

హైదరాబాద్ : మార్చి 27,( అక్షర కలం న్యూస్ )



:2025 - 26 కు గాను రంగారెడ్డి జీల్లా లోని ఎస్సీ నిరుద్యోగుల నుండి నూతన యునిట్ల ఏర్పాటుకు ధరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు రంగారెడ్డి జీల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జొన్నల పద్మావతి పేర్కొన్నారు. ఇదివరకే ఫేజ్ 1
ఎస్సీ యాక్షన్ ప్లాన్ లో భాగంగా యువతి యువకుల కోసం ఈవీ రవాణా వాహనాలైన టూవిల్లర్, త్రీ విల్లర్మరియు వ్యవసాయ పథకం కింద రైతుల కోసం సోలార్ పంపు సెట్స్కోసం గత నెల తేది 16/3/2025 నాడు ఎస్సి యాక్షన్ ప్లాన్ విడుదల చేసిన సంగతి విదితమే!అయితే ఇంకను ఆసక్తి గల అభ్యర్థులు ఫేజ్2 ఎస్సి యాక్షన్ ప్లాన్ లో భాగంగా తేది 2-4-2026 వరకు మరిన్ని నూతన వ్యవసాయ ఆధారిత ఋణ పథకాలను యువత ధరఖాస్తు చేసుకోవచ్చని ఈడి పద్మావతి ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.
ఫేజ్ 2 ఎస్సీ యాక్షన్ ప్లాన్ లో 11
రకాల వ్యవసాయ ఆధారిత యునిట్ల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.
1, వ్యవసాయ డ్రోన్లు, 2, వ్యవసాయ యంత్రముల ఉమ్మడి కిరాయి కేంద్రం, 3, రెండు పాడి పశువులు, 4, పట్టు పరిశ్రమ మల్బరీ సాగు, 5, పట్టు పరిశ్రమ చౌకీ కేంద్రము, 6, కీసాన్ నర్సరీ,
7, తోటల పెంపకం ఆయిల్ ఫామ్,
8, బోర్ బావి సబ్ మెటిరియల్ పంప్ సెట్, 9 సబ్ మెర్సిబుల్ పంప్ సెట్ పైప్ లైన్, 10, సర్వీస్ కనెక్షన్ చార్జెస్, 11, ఓఆర్సీ లైన్ చార్జెస్, వంటీ యునిట్లను
ఓ బి ఎమ్ ఎమ్ ఎస్ ఆన్లైన్ పోర్టర్లో తమ దరఖాస్తులను ఎప్రిల్2వ తేది చివరి నాటికి నమోదు చేసుకోని ఈ పథకాలను సద్వినియోగం చేసుకొవాలనిఈ.డి పద్మావతి గారు పేర్కొన్నారు.

# ఘనంగా శిశుమందిర్ విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవం.

పెద్ద శంకరంపేట్. మార్చ్ 27. ( అక్షర కలం )పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో శుక్రవారం శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఆచార్యులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ క్రమశిక్షణ దేశభక్తి జాతీయభావంతో కూడిన విద్యను శిశు మందిరాలలో అందించడం జరుగుతుందన్నారు. శ్రీరామనవమి పండుగ రోజున శ్రీ సరస్వతి విద్యాపీఠం స్థాపించడం జరిగిందని శిశు మందిరాల యొక్క విశిష్టత గురించి వివరించారు. అనంతరం పప్పు పచ్చడి విద్యార్థులకు పెద్దలందరికీ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాదిగారి గంగాధర్ క్రాంతి లాల్. ప్రబంధకారుని సభ్యులు పున్నయ్య జస్వంత్ టి రవీందర్. రవి వర్మ ,రాము ఆచార్యులు జైహింద్ రెడ్డి శ్రీనివాస్ మాతాజీలు విద్యార్థులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం మహోత్సవం

ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్. మార్చి 27. ( అక్షర కలం)



శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకుని పెద్ద శంకరంపేట రామాలయంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేకంగా అలంకరించిన పూల పందిరిలో సీతారాముల కళ్యాణం కనుల పండుగగా నిర్వహించారు. పలువురు గ్రామ పెద్దలు పట్టు వస్త్రాలు, పుస్తె మట్టెలు, ఒడిబియ్యం తదితర సామాగ్రినీ సమర్పించారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి కళ్యాణ మహోత్సవానికి హాజరై పట్టు వస్త్రాలు సమర్పించి ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు శాలువాతో ఘనంగా సన్మానించారు.అధిక సంఖ్యలో మహిళలు యువకులు ,గ్రామస్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు, పేట సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, గ్రామ పెద్దలు, నాయకులు సురేందర్ రెడ్డి,మురళి పంతులు, వేణు గౌడ్,సుభాష్ గౌడ్, రాయిని మధు, నారగౌడ్, దాచాసంగమేశ్వర్, గంగారెడ్డి ,రాజన్ గౌడ్, కందుకూరి రవీందర్, అన్నారం సత్యనారాయణ, రాగం సిద్దు , శ్రీనివాస్ , సీతారామారావు దేశ్పాండే, అధిక సంఖ్యలో మహిళలు ,యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని జీవితం అందరికీ ఆచరణీయం







రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

మందమర్రి, మార్చి 27 అక్షర కలం ప్రతినిధి:

శ్రీరాముడు ఆచరించిన జీవితం అందరికీ ఆదర్శనీయమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పాలచెట్టు ప్రాంతంలో గల శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర మంత్రి సతీమణి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహశీల్దార్ సతీష్, పట్టణ మున్సిపల్ కమిషనర్ రాజలింగు లతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు. శ్రీరాముడు నీతి, నిజాయితీ ఆచరించి ఆదర్శనీయంగా నిలిచారని, ఆధ్యాత్మిక మార్గం ద్వారా మనశాంతి కలుగుతుందని తెలిపారు. శ్రీరాముని ఆశయాలను అందరం అనుసరించాలని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సిసి రహదారులు, మురుగు కాలువ వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రజలకు వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పట్టణ మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరుగుతుందని, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఒక మనిషి జీవన విధానాన్ని శ్రీరాముడు ఆచరించి చూపారని, నీతి, నిజాయితీ కలిగి ఉండాలని తెలిపారు. శ్రీరాముడు ఆచరించిన జీవన విధానం అందరికీ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. శ్రీరాముడి స్ఫూర్తితో జిల్లా, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దానవాయిగూడెంలో "శ్రీ సీతారాముల కళ్యాణం"

- ఘనంగా నిర్వహించిన"చల్లా కృష్ణ" దంపతులు"

అక్షర కలం/ దానవాయిగూడెం



పాలేరు: 59వ, డివిజన్ లో దానవాయిగూడెంలో శ్రీ సీతారామకళ్యాణ మహోత్సవం కనుల పండగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు శ్రీరామనవమి సందర్భంగా భక్తుల సందోహంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు . "చల్లా కృష్ణ దంపతులు" సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపలకు పాత్రులు అయ్యారు . అనంతరం శాలవతో సత్కరించారు . మంగళ తోరణాలతో అలంకరించి స్వామి వారి విగ్రహాలను , ముత్యాల తలంబ్రాలు , పట్టు వస్త్రాలు , మంగళసూత్రాలు కళ్యాణ మండపానికి ఊరేగింపుగా తీసుకొని వచ్చారు . ఆ తర్వాత కళ్యాణం ప్రారంభమైంది . పానకం వితరణ , జీలకర్ర బెల్లం సమర్పించుట , వితరణ , సాయంకాల పూజ , పవళింపు ఈ కార్యక్రమంలో దానవాయిగూడెంలో పెద్ద ఎత్తున మహిళలు యువకులు "చల్లా కృష్ణ" టీం తదితరులు పాల్గొని సీతారాముల వారి కళ్యాణము ఘనంగా నిర్వహించారు.

అక్షరకలం
APTELRNI No. 2009/27246

## కొండపై రామాలయం దర్శించిన జిల్లా న్యాయమూర్తి



**హన్వాడ, మార్చి 27. అక్షర కలం :**

హన్వాడ మండలంలోని అయోధ్య నగర్ గ్రామ పరిసరాల్లో కొండపై విరాజిల్లుతున్న శ్రీరామాలయం భక్తులను ఆకట్టుకుంటోంది. సుమారు 35 ఏళ్ల క్రితం స్థాపించబడిన ఈ ఆలయం ప్రకృతి సోయగాలతో నిండి ఆధ్యాత్మిక ప్రశాంతతను ప్రసాదిస్తూ ప్రాంతంలో ప్రముఖ తీర్థక్షేత్రంగా నిలిచింది. ఈ ఆలయాన్ని జిల్లా న్యాయమూర్తి డా. రాధా కృష్ణ చౌహాన్, ప్రస్తుతం తెలంగాణ స్టేట్ జ్యుడీషియల్ అకాడమీలో సీనియర్ ఫ్యాకల్టీ సభ్యుడిగా సేవలందిస్తున్న ఆయన, తన సతీమణి డా. జ్యోతితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరాముడు, సీతాదేవి ఆశీస్సులు పొందారు. అనంతరం గ్రామ సర్పంచ్ సురేష్, ఉప సర్పంచ్ శ్రీ పాషా, గ్రామ ప్రముఖులు భీమన్న, సేవనాథ్, వెంకటయ్య, రెడ్డయ్య, బాబు రావు, చాంద్యా నాయక్ తదితరులు జిల్లా న్యాయమూర్తి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. దేవాలయ కమిటీ భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించగా, మొత్తం కార్యక్రమం భక్తి వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, సామాజిక ఐక్యతను ప్రతిబింబించింది.

## ఎమ్మెల్యేను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు విద్యాసాగర్



**ఎల్లారెడ్డి, మార్చి -27(అక్షర కలం )**

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మంచిర్యాల విద్యాసాగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే మదన్ మోహన్ ను శాలువాలతో సన్మానించారుఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్ష పదవి అప్పగించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరేలా శ్రమిస్తానని అన్నారు, అలాగే జిల్లా అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గారు మాట్లాడుతూ, పార్టీ కోసం కృషి చేసే ప్రతి కార్యకర్తను గుర్తించి తగిన గౌరవం కల్పిస్తామని తెలిపారు. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి అందరూ కలిసి పని చేసి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మంచిర్యాల విద్యాసాగర్, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కౌన్సిలర్ దశరథ్, కాంగ్రెస్ నాయకులు తమ్మల శ్యామ్, పప్పు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ టౌన్షిప్‌లో వైభవం గా శ్రీ సీతారాముల కళ్యాణం

**సంగారెడ్డి ప్రతినిధి అక్షరకలం..**

శుక్రవారం సంగారెడ్డి లోని తెలంగాణ టౌన్షిప్ లో శ్రీశ్రీశ్రీ విజయ గణపతి, సుందర అభయాంజనేయ స్వామి వార్ల దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం శ్రీరామనవమి పురస్కరించుకొని శ్రీ సీతారామ కళ్యాణం కన్నుల పండుగ గా జరిగింది. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ముత్యాల తలంబ్రాలను లను ప్రసాదంగా అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు సూర్యకాంత్ మాట్లాడుతూ మా కాలనీలో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తామని రాముని ఆశీస్సులు ఆ కాలనీలో ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దిలీప్ పంతులు, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, సంయుక్త కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కోశాధికారి శరత్ చంద్ర, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మధుకర్,విశ్వేశ్వరరావు, అడ్వైజరీ బోర్డు మెంబర్స్ వెంకటేశ్వర్లు,సుధాకర్ గౌడ్, బాలకృష్ణ,రవీందర్, కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

### హాజరైన వేలాది భక్తులు

### ప్రసాదంగా ముత్యాల తలంబ్రాలు

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..**







సంగారెడ్డిలో శుక్రవారం శ్రీరామనవమి పురస్కరించుకొని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కన్నుల పండుగ గా సీతారాముల కళ్యాణం నిర్వహించారు.రంగ పేట పీఠాధిపతులు పూజ్య శ్రీ మాదవనంద సరస్వతి స్వామి వారి పర్యవేక్షణ లో జ్యోతిర్వాస్తు విద్యా పీఠం పీఠాధిపతి శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు.జగ్గారెడ్డి ఆయన మిత్రులు మరియు రామ్ మందిర్ యువసేన, రామ్ మందిర్ ఆలయ కమిటీ పెద్దల సహకారం తో శ్రీ రామ సీతారాముల కోసం ప్రత్యేకంగా 2.50 కోట్ల రూపాయలు విలువైన బంగారు వెండి ఆభరణాలుసీతారాముల వారికి 2 కిలోల 250 గ్రాముల బంగారం తో కర్ణభరనాలతో కూడిన కిరీటాలు, కంటాభరణాలు, వడ్డానాలు, పద్మ పాదాలు, ధనస్సు, బాణం, యజ్ఞోపవేతం, నయనాలు , తిలకాలు, ముక్కు పోగు, శంకు చక్రాలు, అమ్మవారికి మంగళ సూత్రం , అమ్మవారికి కమల హస్తం, శ్రీ రాముల వారికి శరం తో కూడిన హస్తం10 కిలోల వెండి తో ఆదిశేషుడు, వెండి కల్యాణ పీట చేయించారు.రామ్ నగర్ లోని జగ్గారెడ్డి ఇంట్లో ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల అనంతరం ఆభరణాల తో రామ్ మందిర్ వరకు ఆభరణాల ఊరేగింపు జరిపారు.ఊరేగింపు అనంతరం శ్రీ సీతారాముల వారికి బంగారు ఆభరణాలను సమర్పించారు.

## మరికల్ సీఐ భగవంతు రెడ్డి, ఎస్సైరాములు , కు ఘన సన్మానం....



**(అక్షర కలం,నారాయణపేట, జిల్లా, రిపోర్టర్, సయ్యద్,మార్చి 27 )**

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలో చిత్తనూరు శ్రీ రామాలయం దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మరికల్ సీఐ భగవంతుడి, ఎస్సై రాములు,ఎ ఎస్సై , ఎల్లయ్య,కు శాలువాలతో సన్మాన కార్యక్రమాన్ని దేవాలయం నిర్వాహకులు పూజారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా చిత్తనూరు గ్రామ సర్పంచ్ మురళి, రాష్ట్ర ఎన్నికల సంఘం అధ్యక్షుడు కుత్తడి కుమార్, అన్నదానం నిర్వాహకులు జయంతి రైస్ మిల్ అధినేత రాజశేఖర్ కు శాలువులతో పూలమాలలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుట్ట శ్రీ రాముని దేవాలయం, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డి తో పాటు ,శేఖర్ రెడ్డి ,జగన్ రెడ్డి, రాజేందర్, జయసింహారెడ్డి, తిమ్మారెడ్డి ,భాస్కర్ రెడ్డి, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ శ్రీ నగరేశ్వర శివాలయంలో మంచి నీటి బోర్ ;

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, సయ్యద్, మార్చ్, 27)**

మరికల్ మండల కేంద్రంలోని శివాలయం వద్ద శివ స్వాముల అభ్యర్థన మేరకు వెంటనే స్పందించి ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి సహకారంతో మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం



శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బోర్ వేయించడం జరిగింది. భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ నాయకత్వాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నయ్య , మండల అధ్యక్షులు బెల్లగొంది వీరన్న , పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్ ,యూత్ మండల అధ్యక్షులు కాటేకొండ ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఖాజా ,వార్డ్ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## యువత క్రీడల వైపు అడుగులు వేయాలి ;-- ఎంపీ డి.కె. అరుణమ్మ ;





**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, సయ్యద్, మార్చ్,27)**

మరికల్ : నెహ్రూ యువ కేంద్ర (మై భారత్ కేంద్రం) ఆధ్వర్యంలో యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి.కె. అరుణమ్మ పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మరికల్ యువక మండలి సభ్యులకు స్పోర్ట్స్ కిట్‌ను ఎంపీ డి.కె. అరుణమ్మ స్వయంగా అందజేశారు.జిల్లా యువజన అధికారి కోటా నాయక్, సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.ఈ సందర్భంగా ఎంపీ డి.కె. అరుణమ్మ మాట్లాడుతూ,"యువత దేశ భవిష్యత్తు. యువత క్రీడల వైపు అడుగులు వేస్తే శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రీడలను ప్రోత్సహించడం చాలా అవసరం. క్రీడలు యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచి, మంచి మార్గంలో నడిపిస్తాయి. ప్రతి గ్రామంలో యువజన సంఘాలు సామాజిక బాధ్యతతో పాటు క్రీడా అభివృద్ధికి కూడా కృషి చేయాలి" అని అన్నారు.అలాగే, నెహ్రూ యువ కేంద్రం మరియు మై భారత్ కేంద్రం ద్వారా యువతకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని,యువజన సంఘాలు సమాజ అభివృద్ధికి అంకితభావంతో ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోమరికల్ యువక మండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వై. శ్రీనివాసులు,అంజప్ప, శేఖర్, మహేందర్, తరుణ్ కుమార్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా,నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్‌కు చెందిన తిరుపతి రెడ్డి పాల్గొని యువతకు ప్రోత్సాహన్నిచ్చారు.మరియు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు యువజన సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని,యువతలో క్రీడల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం ద్వారా యువతలో క్రీడా చైతన్యం, ఐక్యత, సామాజిక బాధ్యత, సేవా భావం మరింత పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు.

## బంజారా క్యాలెండర్ ఆవిష్కరణ

**ఎల్లారెడ్డి, మార్చి -27(అక్షర కలం )**

బంజారాలకు ఉపయోగపడే రీతిలో క్యాలెండర్ తయారు చేయడం అభినందనీయమని ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం ఎల్లారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి సర్దార్ నాయక్, ఎల్లారెడ్డి డివిజన్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఖోల దాశిరం నాయక్ అన్నారు. ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం ఆధ్వర్యంలో తయారు చేసిన 2026 క్యాలెండర్‌ను శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గిరిజనులంతా ఐకమత్యంతో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల ప్రధాన కార్యదర్శి సర్దార్ నాయక్, డివిజన్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఖోల దాసిరాం నాయక్, నాయకులు లింబేష్, సంగ్యా నాయక్, జైల్ సింగ్, మాన్య, సవాయి సింగ్, కిషన్, రవి, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955